


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 234 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 30 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 234 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 30 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా
# తయారుకావాలి

- వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం
- పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ
- ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు. జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

## అలా మాట్లాడితే...
## పాకిస్థాన్‌కే వెళ్లిపోండి

- పహల్గామ్ దాడి నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు
- మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్న పవన్
- అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలన్న జనసేనాని
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్న డిప్యూటీ సీఎం




**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్ ఉగ్రవాద ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు. అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని జనసేనాని అన్నారు. ఈ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈరోజు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాలులో జనసేన పార్టీ

వివరాలు 2లో..

## నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు



- మధ్యాహ్నం 1 గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల
- మార్చి 21 - ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరు
- ఈసారి మార్కుల మెమోలో గ్రేడ్‌లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు
- కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు

వివరాలు 2లో..

## రైల్లో పహల్గామ్ టెర్రర్ అటాక్ రీల్ చూస్తున్న వ్యక్తిపై దాడి



- భోపాల్-ఇండోర్ ప్యాసింజర్ రైలులో 23 ఏళ్ల యువకుడిపై దాడి
- పహల్గామ్ ఉగ్రదాడి రీల్స్ చూడటమే ఘర్షణకు కారణమని ఆరోపణ
- ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై ప్రభుత్వ రైల్వే పోలీసుల (జీఆర్పీ) కేసు
- బాధితుడి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు
- నిందితులు ఇండోర్ వాసులుగా అనుమానం, సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు

వివరాలు 2లో..

## పాకిస్థాన్ ను నాలుగు ముక్కలు చేయాలి
### సుబ్రహ్మణ్యస్వామి సంచలన ట్వీట్



- పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేయాలన్న సుబ్రహ్మణ్యస్వామి
- బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ స్వతంత్ర దేశాలుగా ఏర్పడాలని వ్యాఖ్య
- పశ్చిమ పంజాబ్‌ను 'బకిస్థాన్'గా పేర్కొన్న స్వామి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ, దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేసి,

## నేడు విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- టీడీపీ నేత దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకకు వెళ్లనున్న రేవంత్
- గత వారం రేవంత్ నివాసానికి వెళ్లి పెళ్లికి ఆహ్వానించిన దేవినేని ఉమా
- వివాహ వేడుకలో చంద్రబాబును రేవంత్ కలిసే అవకాశం



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఏపీలో పర్యటించనున్నారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన బెజవాడకు

వివరాలు 2లో..

## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము

- ఇటీవల జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి
- కావలికి చెందిన జనసేన సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ మృతి
- నివాళి కార్యక్రమం నిర్వహించిన జనసేన హైకమాండ్
- పాల్గొన్న పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పో యిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సో మిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన అగ్రనే తలు

వివరాలు 2లో..

## పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య..
# దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి

- నివేదికను బహిర్గతం చేయబోమని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య
- వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన
- జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:** పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయటపెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. దేశ భద్రతకు సంబంధించిన నివేదికలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం

## వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

- వివేకా హత్య కేసులో ముందస్తు బెయిల్ పై ఉన్న అవినాశ్ రెడ్డి
- బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్
- తదుపరి విచారణను జులై చివరకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**పెన్ పవర్ డెస్క్:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు

వివరాలు 2లో..

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

- ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ఏడాది పొడిగింపు
- 2026 మార్చి 30 వరకు కొనసాగింపునకు ప్రభుత్వం నిర్ణయం
- ఆర్థిక శాఖ అనుమతితో నియామకం అయిన వారికే వర్తింపు

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీకాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో, వారి సర్వీసులను 2026 మార్చి 30వ తేదీ వరకు కొనసాగించాలని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చాణక్యనీతి: మంచిగా బతకాలంటే ఇవి త్యాగం చేయాల్సిందే..!

ఆచార్య చాణక్యుడు తన తెలివితేటలు ... పాండిత్యం తో శక్తివంతమైన సామ్రాజ్యాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆయనకు రాజకీయాలతో పాటు ఇతర అంశాలపై పట్టు ఉండేది. చాణక్య నీతిలో అనేక అంశాలు ఉన్నాయి. చాణక్య నీతి నాల్గవ అధ్యాయంలో మంచిగా జీవించాలంటే మానవుడు ఏమేమి త్యాగం చేయాలో వివరించారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. .

ఆచార్య చాణక్య గొప్ప తన నీతి శాస్త్రంలో జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. చాణక్య తెలిపిన జీవన విధానాలను అవలంబించడం ద్వారా ఎవరైనాసరే తమ జీవితాన్ని సరళంగా తేలికగా మార్చుకోగలుగుతారు. అందుకే చాణక్య అందించిన నీతి సూత్రాలు నేటికీ అనుసరణీయంగా ఉన్నాయి. చాణక్య తెలిపిన విధానాలు కొంతవరకూ కఠినంగా అనిపించినప్పటికీ వీటిని జీవితంలో అమలుచేస్తే సంతోషకరమైన జీవితాన్ని అందుకోవచ్చు. జీవితంలో విజయం సాధించాలంటే ఎటువంటి లక్షణాలు కలిగివుండాలో ఆచార్య చాణక్యుడు తెలియజేశారు.

**త్యజేద్ధర్మ దయాహీనాం విద్యాహీనాం గురు త్యజేత ?**
**త్యజేత్క్రోధముఖీ భార్యా నిఃస్నేహన్బన్ధ్వంస్త్యజేత్?**

ఈ శ్లోకం ప్రకారం, మతంలో కరుణ లేకపోతే .. గురువుకు జ్ఞానం లేకపోతే.. అటువంటి వారిని విడిచిపెట్టడం సముచితం. ఈ శ్లోకం కోపంగా ఉన్న స్త్రీని మరియు అనురాగం లేని బంధువులను కూడా వదిలివేయాలని చెబుతుంది. ఆచార్య చాణక్యుడు త్యాగం ప్రాముఖ్యతను వివరించాడు. మానవుడు తన జీవితంలో కొన్ని విషయాలను వదులుకోవడం మంచిది. అలా వదులుకోకపోతే అవి హాని మాత్రమే కలుగజేస్తాయని చాణక్యుడు నాల్గవ అధ్యాయంలో వివరించారు. చాణక్య నీతిలో విద్య ఎంతముఖ్యమో వివరించారు. చాణక్య నీతి ప్రకారం..గురువు పాత్ర గురించి వివరిస్తూ.. జ్ఞానం లేని గురువును వదిలివేయాలని, లేకుంటే నష్టం కలుగుతుందని చాణక్యుడు వివరించాడు. గురువుతో గొడవలు వద్దు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం. ఒక మంచి ఉపాధ్యాయుడు వ్యక్తి జీవితంలో మార్గదర్శి అవుతారు. అయితే కొందరు మాత్రం కోపంతో గురుదేవుడుని కించ పరిచేలా మాట్లాడుతూ వారి గురించి చెడుగా మాట్లాడానికి కూడా వెనుకాడరు. ఇలా చేయడం ద్వారా మీరు గురువును మాత్రమే కాదు జ్ఞానానికి కూడా దూరం అవుతారు.

కో పం విషయంలో ...కోపానికి దూరంగా ఉండాలి. కోపం వ్యక్తిని నాశనం చేస్తుంది . అతని జీవితంలో ఆనందం .. శాంతి లేకుండా చేస్తుంది . కోపం మనిషిలోని ఒక స్వభావం. స్త్రీ, పురుషులు, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ కోపం వస్తుంది. అయితే చాలా సార్లు కోపం సమయం సందర్భంలో పని లేకుండా అనుకోకుండా వస్తుంది. అలా అదుపు లేకుండా వచ్చే కోపం వలన అనర్థం కలుగుతుందని చాణుక్యుడు చెబుతున్నారు. అంతేకాదు కోపంలో అవతలి వ్యక్తి ఎవరనేది పట్టించుకోకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడానికి కూడా మనిషి వెనుకాడడు. కొంచెం సేపటి తర్వాత కోపం అదుపులోకి వచ్చాక. అయ్యో నేను అలా అనకుండా ఉండాల్సింది. లేకపోతే అలా చేయకుండా ఉండాల్సింది అంటూ చింతిస్తూ ఉంటారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఆచార్య చాణక్యుడి విధానాలను ఆచరించడం ఉత్తమ మార్గమని పెద్దలు చెప్పారు. చాణక్య విధానం ప్రకారం ఎంత కోపం వచ్చినా కొంతమందితో ఎప్పుడూ గొడవ పడకండి. లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది.

ప్రతి వ్యక్తి కుటుంబ సభ్యులకు.. బంధువులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తాడు. బంధువులు మిమ్మలను ప్రేమించకపోతే చాణక్యుడు తెలిపిన నీతి సూత్రాల ప్రకారం వారికి దూరంగా ఉండండి. వారితో స్నేహాన్ని తగ్గించుకోవడం చాలా మంచిదని చెప్పారు. ఇక కుటుంబ సభ్యుల విషయంలో .. వారితో గొడవ పడకండి. చాణక్య విధానం ప్రకారం మన కుటుంబ సభ్యులపై ప్రతి చిన్న విషయానికి కోపాన్ని చూపించకూడదు. మీ మంచి చెడులను అర్థం చేసుకునేది అవసరానికి అండగా ఉండేది కుటుంబమే. అటువంటి పరిస్థితిలో కుటుంబ సభ్యులతో గొడవ పడటం మీ శ్రేయోభిలాషులను కోల్పోవడంతో ఇబ్బందులు పడతారు. ఒకొక్కసారి మీరు పశ్చాత్తాపడే పరిస్థితులు రావచ్చు .. అంతే కాక భవిష్యత్తులో మీకు సరైన మార్గాన్ని చూపే కుటుంబ సభ్యులు కూడా దూరం అయ్యే అవకాశం ఉంది. చాణక్య నీతి ప్రకారం ప్రతి వ్యక్తి జీవితంలో లక్ష్యాన్ని కలిగి ఉండాలి. దీని వలన ఏకాగ్రత.. ప్రేరణ ఉంటాయి. సహనం కోల్పోకుండా ఉండటంతో శత్రువులు పడతారు. మిమ్మల్ని ప్రోత్సహించి.. మీకు అండగా ఉండే వ్యక్తులతో స్నేహం చేయడం చాలా మంచిది.ఒకే విధమైన విలువలు, లక్ష్యాలను పంచుకునే వ్యక్తులతో పరిచయం మంచిదని చాణక్యనీతి ద్వారా తెలుస్తోంది.

# నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు రేపు (బుధవారం) విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడం, నూతన విధానంలో మార్కుల మెమోల జారీపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**మార్కుల మెమోలో మార్పులు**

ఈ సంవత్సరం నుంచి పదో తరగతి మార్కుల మెమోల విధానంలో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. గతంలో కేవలం సబ్జెక్టుల వారీగా గ్రేడ్లు, సీజీపీఏ మాత్రమే ఇచ్చేవారు. అయితే, ఇక నుంచి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్ మార్కులను విడివిడిగా చూపించడంతో పాటు, మొత్తం మార్కులు, గ్రేడ్‌లను కూడా మెమోలో పొందుపరచనున్నారు. అలాగే, విద్యార్థి ఉత్తీర్ణత (పాస్/ఫెయిల్) వివరాలను కూడా స్పష్టంగా పేర్కొంటారు. బోధనేతర కార్యక్రమాల్లో (కో-కరిక్యులర్ యాక్టివిటీస్) విద్యార్థుల ప్రతిభకు కూడా గ్రేడ్లు ఇవ్వనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ వంటి నాలుగు విభాగాలకు సంబంధించిన గ్రేడ్లను కూడా మార్కుల మెమోలో ముద్రించనున్నట్లు అధికారులు తెలిపారు.

# రైల్లో పహల్గామ్ టెర్రర్ అటాక్ రీల్ చూస్తున్న వ్యక్తిపై దాడి

**పెన్ పవర్ డెస్క్:**భోపాల్ నుంచి ఇండోర్ వెళుతున్న ప్యాసింజర్ రైలులో ఓ యువకుడిపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మొబైల్ ఫోన్‌లో పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన రీల్స్ చూస్తున్నాడనే కారణంతో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడి చేసి, దూషించారని 23 ఏళ్ల బాధితుడు ఆరోపించాడు. ఈ మేరకు ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జీఆర్పీ టీఐ రష్మీ పాటిదార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై బీఎన్ఎస్ సెక్షన్లు 118(1) (ప్రమాదకర ఆయుధాలతో ఉద్దేశపూర్వకంగా గాయపరచడం), 296 (దూషించడం), 351 (నేరపూరిత బెదిరింపు) తదితర సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుడికి వైద్య పరీక్షలు నిర్వహించామని, ఘటనకు సంబంధించిన వీడియో, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆమె వివరించారు.

బాధితుడి కథనం ప్రకారం, శనివారం రాత్రి అతను షుజాల్‌పూర్ నుంచి భోపాల్-ఇండోర్ ప్యాసింజర్ రైలు ఎక్కాడు. రైలు దేవాస్ స్టేషన్ దాటిన తర్వాత, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తన వద్దకు వచ్చి, పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన రీల్స్ చూడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. రీల్స్ చూస్తూ తమ వైపు చూస్తున్నావని, రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నావని ఆ ఇద్దరు తనతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపాడు."ఈ క్రమంలోనే వారి మధ్య గొడవ జరిగి అది దాడికి దారితీసింది" అని పోలీస్ అధికారి తెలిపారు. నిందితులు తమది ఇండోర్‌లోని చందన్ నగర్ ప్రాంతమని చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడని ఆమె అన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని అధికారి రష్మీ పాటిదార్ ధృవీకరించారు.

# నేడు విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

వెళ్లనున్నా రు. ఉదయం 9.15 గంటలకు రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు విజయవాడ సమీపంలోని కానూరులో ఉన్న ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఉదయం 10.50 గంటల నుంచి 11.30 గంటల వరకు జరిగే వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం విజయవాడ నుంచి తిరుగుపయనమవుతారు. మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ చేరుకుంటారు. గత వారం దేవినేని ఉమా హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసి, తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరు కావాలని ఆయన సీఎంను ఆహ్వానించారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు దేవినేని ఉమాతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. పార్టీలు మారినప్పటికీ వారి మధ్య స్నేహ బంధం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మిత్రుడి ఆహ్వానం మేరకు రేవంత్ రెడ్డి ఈ వివాహానికి హాజరవుతున్నారు.మరోవైపు, ఈ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరవనున్నారు. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై కలుసుకునే అవకాశం ఉంది.

# వైఎస్ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

- మొదటి పేజి తరువాయి

సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు. విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది. అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

# మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము

- మొదటి పేజి తరువాయి

ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, పహల్గామ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సామాన్య అరటి పండ్ల వ్యాపారి కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి జీవితం గడుపుతున్న మధుసూదన్ రావు ఉగ్రవాదుల దాడిలో మరణించడం అత్యంత బాధాకరమని న్నారు. దాడి జరిగిన తీరును ఆయన భార్య వివరిస్తుంటే తట్టుకోలేకపోయానని ఆవేదన చెందారు.ఈ ఘటన జరిగిన వెంటనే పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల

పాటు సంతాప దినాలుగా ప్రకటించామని నాదెండ్ల తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి వివిధ కార్యక్రమాల ద్వారా నివాళు లర్పించామని, భారతీయుల ఐక్యతను చాటేందుకు మానవహారం కూడా నిర్వహించామని వివరించారు. పార్టీ శ్రేణులలో జాతీయవాదాన్ని పెంపొందించేలా పవన్ కల్యాణ్ పార్టీని నిర్మించారని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా దీటైన, బలమైన సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి

- మొదటి పేజి తరువాయి

అభిప్రాయపడింది. "దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ఏ నివేదికనూ మేం బహిర్గతం చేయబోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీంకోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పించినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు.అయితే, ఈ సేవల పొడిగింపునకు ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. గతంలో ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే ఈ పొడిగింపు ప్రయోజనం వర్తిస్తుందని ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిబంధన పరిధిలోకి రాని వారికి ఈ పొడిగింపు వర్తించదు. అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్తగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవాలంటే, తప్పనిసరిగా ముందుగా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా కొత్త కాంట్రాక్ట్ నియామకాలు చేపట్టరాదని తెలిపింది.

# అలా మాట్లాడితే... పాకిస్థాన్‌కే వెళ్లిపోండి

- మొదటి పేజి తరువాయి

నివాళుల కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు. ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని తెలిపారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ గుర్తుచేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు ఫ్యామిలీకి పార్టీ తరఫున రూ.50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. "చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారు. కుటుంబాన్ని తీసుకుని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటే. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలి. మత కలహాలు సృష్టించేవారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# పాకిస్థాన్ ను నాలుగు ముక్కలు చేయాలి

- మొదటి పేజి తరువాయి

నాలుగు ప్రాంతా లుగా విభజించాలంటూ ఆయన చేసిన సూచన ప్రకంపనలు సృష్టిస్తోంది. "పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేయడమే మన దీర్ఘకాలిక లక్ష్యం" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ ప్రాంతాలు విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడాలని ఆయన అన్నారు. పాక్ లోని పశ్చిమ పంజాబ్ ప్రాంతాన్ని వ్యంగ్యంగా 'బకిస్థాన్' అని సంబోధిస్తూ, దానిని శత్రువుగా చూడాలని అభిప్రాయపడ్డారు. ఈ ట్వీట్ ద్వారా, పాకిస్థాన్ లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న వేర్పాటువాద ఉద్యమాలకు స్వామి పరోక్షంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ లలో దశాబ్దాలుగా స్వాతంత్ర్య ఆకాంక్షలు, అసంతృప్తి కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బలూచిస్థాన్ ప్రాంతానికి చెందిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ వంటి సంస్థలు పాక్ ప్రభుత్వంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. ఇదే తరహా అభిప్రాయాలను గతంలో ఇతర బీజేపీ నేతలు కూడా వ్యక్తం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఇటీవల మాట్లాడుతూ, బలూచిస్థాన్ స్వాతంత్ర్య ఉద్యమం కారణంగా పాకిస్థాన్ నుంచి విడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే కూడా 2025 నాటికి పాకిస్తాన్ మూడు ముక్కలవుతుందని (బలూచిస్థాన్, పఖ్తూనిస్థాన్, పంజాబ్) అభిప్రాయపడ్డారు. స్వామి తాజా ట్వీట్ ఈ చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

# పాకిస్థాన్ జిందాబాద్ అన్నాడు... అక్కడిక్కటే కొట్టి చంపారు!

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ అంటే ప్రజలు ఎలా మండిపడుతున్నారో చెప్పే ఘటన కర్ణాటకలోని మంగళూరులో చోటుచేసుకుంది. స్థానికంగా జరిగిన ఓ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశాడన్న కారణంతో ఓ వ్యక్తిపై కొందరు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రధాన నిందితుడితో సహా పది మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ ముమ్మరం చేశారు. మంగళూరు శివార్లలోని కుడుపు గ్రామంలో భట్ర కల్లూర్తి ఆలయం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. అక్కడ జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో మృతుడికి, సచిన్ అనే మరో వ్యక్తికి మధ్య మొదట వాగ్వాదం చోటుచేసుకుంది. అది తీవ్ర ఘర్షణగా మారి, కొందరు గుంపుగా చేరి బాధితుడిపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి, కాళ్లతో తన్నారు. సాయంత్రం ఆలయ సమీపంలో బాధితుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనను కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర ధృవీకరించారు. క్రికెట్ మ్యాచ్‌లో 'పాకిస్తాన్ జిందాబాద్' అని అరిచినందుకు కొందరు దాడి చేశారని, బాధితుడు తర్వాత మరణించాడని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. 10-12 మందిని అరెస్టు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు. మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ మాట్లాడుతూ, పోస్టుమార్టంలో తీవ్ర గాయాల వల్లే మృతి చెందినట్లు నిర్ధారణ అయిందన్నారు. వెన్నుపై పదేపదే కొట్టడం వల్ల అంతర్గత రక్తస్రావం, షాక్‌తో మరణించినట్లు నివేదిక వెల్లడించిందని తెలిపారు. ప్రధాన నిందితుడైన సచిన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది నేరంలో పాల్గొనడంతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కఠిన సెక్షన్లు నమోదు చేశామని, దీని కింద జీవిత ఖైదు లేదా మరణశిక్ష పడే అవకాశం ఉందని వివరించారు. స్థానికుడి ఫిర్యాదు మేరకు 19 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ డేటా ఆధారంగా పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# ప్రత్యేక ఆకర్షణగా జాతర లైటింగ్



చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 29:శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహెూత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకు జాతరకు ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలబడింది ఇంత అద్భుతమైనలైటింగ్అందించినటువంటి మాకవరపాలెం చెందిన బాబులు కు మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు ఉత్సవ కమిటీ సభ్యులుసన్మానం చేయడం, అమ్మవారి ఫోటో బహుకరించారు అలాగే ఇంత చక్కటిలైటింగ్అందించినందుకు మా యొక్క కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు

ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురియా హేమంత్ కుమార్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు కమిటీ సభ్యులు షేక్ నూర్ సాహెబ్( వైస్ సర్పంచ్) వర్తక సంఘం అధ్యక్షులు బేతాళుడు గంజారి రమణ, తాటిపాక నాగేశ్వరరావు, పండు, రాఘవ రేమల మౌళి తదితరులు పాల్గొన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## అల్లూరి జిల్లాలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు



**రెండు చోట్ల తారసపడిన మావోయిస్టులు**

**విప్లవ సాహిత్యం మందు గుండు సామగ్రి స్వాధీనం**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఏప్రిల్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో మళ్లీ పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు సంఘటన జరగటంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు తగ్గుముఖం పట్టడంతో మారుమూల ప్రాంతాలలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు వేగవంతంగా అమలు జరుగుతున్నాయి. అటువంటి సమయంలో మళ్ళీ అల్లూరి జిల్లాలో మావోయిస్టుల ఎదురుకాల్పుల సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. అల్లూరి జిల్లా పోలీస్ అధికార యంత్రాంగానికి అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారంతో ఆ ప్రాంతంలో విస్తృతంగా పోలీసుల గాలింపు చర్యలు కొనసాగిస్తూ ఉండగా కాకుల మామిడి గ్రామ సమీపంలో పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తుండగా సుమారు 15 మంది మావోయిస్టులు వారికి తారస పడ్డట్లు తెలిసింది.మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా పోలీస్ బలగాలు ఆత్మరక్షణ నిమిత్తం ఎదురుకాల్పులు జరిపారు. ఫలితంగా మావోయిస్టులు అక్కడి నుండి అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. మళ్లీ మావోయిస్టులు కంటారం గ్రామ సమీపంలో మళ్లీ కనిపించారు.అక్కడ కూడా పోలీసులపై మావోయిస్టులు ఎదురు కాల్పులు చేసుకుంటూ అటవీ ప్రాంతాల్లోకి పారిపోయారు. కాల్పుల అనంతరం పోలీసులు మావోయిస్టుల యొక్క అమ్యూనికేషన్, లాజిస్టిక్స్, సాంకేతిక పరికరాలు, మావోయిస్టు సాహిత్యం, దుస్తులు,ఔషధాలు మరియు సిరంజీలు,కిట్ బ్యాగులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణా నష్టం సంభవించలేదని తెలిసింది. ఈ సంఘటనతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఆయా ప్రాంతాలలో ప్రత్యేక బలగాలను తరలించి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# చందనోత్సవం అధికారులకు దిశా నిర్దేశం





- చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రైరన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఏప్రిల్ 29** :సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఉదయం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో సంగీత్ మా థుర్, ఇతర డిప్యూటీ కలెక్టర్లు, సింహాచలం ఈవో, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ., ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితుల ను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. కొన్ని అంశాలపై కలెక్టర్ ఆయా విభాగాల అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. ముందు గా కొండ దిగువున కొత్త ఘాట్ రోడ్డులో, న్యూ గోశాల రోడ్లో, పాత గోశాల రోడ్లలో ఏర్పాట్లను పరిశీ లించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొండ దిగువున, హెూల్డింగ్ పాయింట్లలో వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలిం చారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసు కోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారు లకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామి యానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని సూచించారు.

దర్శనాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్డింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని చెప్పారు. ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయో టాయిలెట్లను తగినన్న ఏర్పాటు చేయాలన్నా రు. అనంతరం ప్రధాన ద్వారం గూండా ఆల యంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థి తులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. వేరుగా ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జీ.వీ.ఎం.సీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతర ఘనంగా ముగింపు





**జాతర ఘనంగా నడిపించిన అధికారులు**

**నాయకులు భక్తులకు ధన్యవాదాలు**

**ఉత్సవ కమిటీ అధ్యక్షులు హేమంత్ కుమార్**

**కార్యదర్శి పసుపులేటి వినాయక రావు**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 29 :-**చింతపల్లి ఆరాధ దైవమైన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగింపు ఘనంగా ముగిసింది ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు ప్రజలు సమిష్టిగా పాల్గొని పండుకోకు విశేష శోభ కలిగించారు జాతరకు ఎన్నడూ లేనంత జన సముద్రంతో నాలుగు రోజులపాటు ఎంతో ఖర్చుతో కూడిన ప్రతి రూపాయి గ్రామములో ఇచ్చిన భక్తులు అందరికీ ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురియా హేమంత్ కుమార్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు భక్తులందరూ ముత్యాలమ్మకు రుణపడి ఉంటామని అమ్మవారి దయ ఎప్పుడు చింతపల్లి ప్రజానీకం మీద ఉంటుందని ఈ ఉత్సవాలకు 45 రోజులుగా మా వెనక ఉండి నడిపించిన ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ ప్రత్యేకధన్యవాదాలు తెలుపుతున్నాము ముఖ్య అతిథులు మాకు అందించిన సహకారంఎప్పుడు రుణపడి ఉంటామని ఉత్సవ కమిటీ ద్వారా మీకుతెలియజేస్తున్నాం

పాడేరు శాసనసభ్యులు మత్సరాస విశ్వేశ్వర రాజు అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మ తనుజ రాణి , ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర నియోజకవర్గ ఎంపీపీ కోరారు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య టిడిపి ఇన్చార్జ్ గిడ్డేశ్వరి జీసి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాజీ మంత్రివర్యులుపసుపులేటి బాలరాజుమాజీశాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాజీ అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి శ్రీ అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ చింతపల్లి ఏఎస్పి నవ్ జ్యోతి మిశ్రా డివై.వి.నరసింహారావు డి.పి.ఓ బిలవరాజు డి.ఎల్ పి ఓ సంతోష్ కుమార్ మండల అధికారులు తహసిల్దార్ రాజకుమార్ ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముత్యాలమ్మ కమిటీకి ఎంతో సహకరిస్తూ పండుగను ఇంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన స్థానిక సీఐ వినోద్ బాబు ఎస్సై రమణ ఎస్సై వెంకటేశ్వరరావు మొత్తం పోలీస్ డిపార్ట్మెంట్ వారికి కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే చింతపల్లి పట్టణంలో చెత్త పేరుకుపోకుండాఎప్పటికప్పుడు శుభ్ర పరిచిన పంచాయతీ శాఖ వారికి, ప్రతినిత్యం స్థానిక ప్రజలకు మరియు పండగలో వ్యాపారం నిర్వహించడానికి వచ్చిన వ్యాపారస్తులకు నిత్యం నీటి కొరత లేకుండా నీటిని అందించిన నీటి పారుదల శాఖ వారికి స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత కార్యదర్శి శ్రీధర్ జూనియర్ అసిస్టెంట్ అంబేద్కర్ అదే విధంగా పంచాయతీ సిబ్బంది యావన్మందికిహృదయపూర్వక ధన్యవాదాలు, ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీశ్రీశ్రీ ముత్యాల అమ్మవారి జాతర మహెూత్సవములు ఎంతో ఖర్చుతో కూడినది, అందుకు తమ వంతు సహాయంగా ఆర్థిక సహకారం అందించిన గ్రామ ప్రజలందరికీ అదేవిధంగా ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ . కె బాలం పడాల్ అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన యువతకుప్రత్యేకధన్యవాదాలు తెలియజేస్తున్నాము, వర్తక సంఘం మోటార్ యూనియన్ మరియు అన్ని వర్గాల, సంఘాల వారికి ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు మునుపెన్నడులేని విధంగా అంగరంగ వైభవంగా జరిగిన ముత్యాలమ్మ పండుగను పత్రికా సహెూదరులు అందరూ పండుగ ఏర్పాట్లు ప్రారంభం నుంచి అనుపోత్సవం వరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రజల కనులకు కట్టినట్లు చూపించారు, అందును బట్టి పత్రికా సహెూదరులు అందరికీ పేరుపేరునా ఉత్సవ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము,

## వైఎస్ జగన్‌ను కలిసిన విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె. రాజు



**పార్టీ నియామకానికి కృతజ్ఞతలు తెలియజేసిన సందర్భం**

**విశాఖ ఉత్తరం, ఏప్రిల్ 29 (పెన్ పవర్):**తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న అనంతరం, విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమితుడైన కె.కె. రాజు, జగన్‌మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ కూడా ఉన్నారు. పార్టీపై అంకితభావంతో పని చేసి అధినాయకత్వ నమ్మకానికి న్యాయం చేస్తానని కె.కె. రాజు తెలిపారు.

# మే 2 మన్యం బందుకు సంపూర్ణ మద్దతు



**గిరిజన ప్రత్యేక డీఎస్సీకి ఆర్డినెన్స్ తీసుకురావాలి**

**సిపిఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు**

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఏప్రిల్ 29:** గిరిజన ప్రత్యేక డీఎస్సీకి ఆర్డినెన్స్ తీసుకురావాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, గిరిజన ప్రాంత ఉద్యోగులను గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మే రెండవ తేదీన మన్యంలో నిర్వహించే బందుకు సిపిఎం పార్టీ జీకే వీధి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాలుకొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెగా డీఎస్సీ తీసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరుకులో ఎన్నికల సమావేశంలో జీవో నెంబర్ 3 రద్దు చేయటంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని, దీన్ని జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని, నేను అధికారంలోకి వస్తే గిరిజనులకు న్యాయం చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు మాట మార్చి గిరిజనులకు అన్యాయం చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని రాజకీయ నాయకులు అధికారం కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షానికి దుమ్మెత్తి పోస్తారు, అధికారానికి వచ్చేసరికి వారు పార్టీ గిరిజనులకు ఉన్న చట్టాలను హక్కులను రిజర్వేషన్ తొలగిస్తుంటే మాత్రం కింద స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు నాయకులు ఎవరూ మాట్లాడరని, ధర్నాలు పత్రికల్లో ప్రకటనలు చేయరు అని అన్నారు. ఇది రాజకీయ నాయకుల తీరు. కావున గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు మేధావులు అందరూ గమనించి మే రెండవ తేదీన గిరిజన సంఘాలు తలపెట్టిన మన్యం బందును రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజనులకు జీవో నెంబర్ 3, గిరిజన డీఎస్సీకి ప్రత్యేక ఆర్డినెన్స్ వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.

# డీఎస్సీ అంటూ ఏజెన్సీ వాసులకు ఎంగిలి మెతుకులు

**వైయస్సార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్టి సెల్ జల్లి సుధాకర్**



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 29:-** కూటమి ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించి గిరిజనులకు తీవ్ర నిరాశ మొండి చేయి చూపించిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగం జల్లి సుధాకర్.తీవ్రంగావిమర్శించారు ఆకలితో ఉన్నవారికి ఎంగిలి మెతుకులు వేసినట్లు గిరిజన కోట ఇంత దారుణంగా తీస్తారా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఒక పోస్టుకు వెయ్యి మంది చొప్పున ఈరోజు పోటీ పద్ధతి ఉందని ఇది చాలా అన్యాయమని టెట్ పాసైన విద్యార్థులు ఎంతమందో ఈ ప్రభుత్వానికి తెలియదా అర్థరహితంగా వ్యవహరిస్తారా అని ఆయన విమర్శించారు. జీరో నెంబర్ 35 మా వైయస్సార్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో పోరాడినప్పటికీ కోర్టులు సాకుతో రద్దు చేయడం జరిగిన విషయంశ్రోతలకువిధితమేనని ఇది ఏడు రాష్ట్రాల విషయమని కోర్టుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఆయన గుర్తు చేశారు చంద్రబాబు నాయుడు గారు గద్దెనెక్కటం కోసం జీరో నెంబర్ కి త్రి బదులు ప్రత్యన్మె మార్గం చూస్తామని చెప్పారు కదా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు గిరిజన శాఖ మంత్రి గారు కూడా హెల్త్ వర్కర్ల విషయంలో మొదటి సంతకం చేసి ఇప్పటివరకు ఆ విషయం కూడా అతిగతి లేకుండా పోయిందన్నారు ముఖ్యమంత్రి మాట తప్పితే మంత్రి మాట తప్పదా అని ఆయన యద్దవ చేశారు గిరిజన ప్రాంతం అన్న గిరిజన జాతర చంద్రబాబు నాయుడు గారికి మొదటినుండి చిన్న చూపేనని మైనింగ్ సంబంధించి 97 జీవోను కూడా ఆయన తీసుకొస్తే జగన్ గారు రద్దు చేసిన విషయం గుర్తు చేశారు సచివాలయ ఉద్యోగాలు గిరిజన ప్రాంతానికి చెందిన వారికి గిరిజనులకే ఇచ్చారని మద్యం షాపుల్లో జిసిసి డోర్ టు డోర్ వాలంటరీ వ్యవస్థ అంతా గిరిజనులకు స్థానికులకే ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు మా ప్రభుత్వం వచ్చి ఉంటే మెగా డీఎస్సీ అంటే పూర్తిగా విద్యారంగానికి ఫుల్ పెల్లి చేసేలాగా పోస్టులు భర్తీ చేసి ఉండేవారని ఆయన అన్నారు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని ఆకలి కేకలు చేసేలా చేస్తున్నారని ఉద్యోగ ఉపాధి మార్గాలు ఎన్నో ఉన్నప్పటికీ ఆయన స్వలది కోసమే ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప ప్రజలు బాగోగులు కోసం ఏమి పట్టించుకోవట్లేదు అని ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఇలాగే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర సంఘాల నుండి ప్రతిఘటన తప్పదని అని ప్రభుత్వానికి హెచ్చరించారు

## గిరిజన ఎమ్మెల్యే లు మౌనం వీడి గిరిజన డిఎస్సీ కోసం ముఖ్యమంత్రి ని ఒప్పించాలి...




**కురుపాం, పెన్ పవర్,ఏప్రిల్ -29,**
రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం లోని గిరిజన ఎమ్మెల్యే లు మౌనం వీడి , ముఖ్యమంత్రి తో మాట్లాడి ఒప్పించి "గిరిజన ప్రత్యేక డి ఎస్సీ" ప్రకటన చేసే విధంగా ప్రయత్నం చేయాలని గిరిజన సంక్షేమ సంఘం, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏ టీ ఏ) గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యూ ) ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్ ) నాయకులు డిమాండ్ చేశాను. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం లో ఆ సంఘాల నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయి బాబు, మువ్వల అమర్నాథ్, పల్ల సురేష్, పాలవలస భగవాన్ తదితరులు మాట్లాడుతూ
ముఖ్యమంత్రి కురుపాం, అరకు ఎన్నికల ప్రచారం లో
గిరిజన ఉద్యోగాలు గిరిజనులకే ఇస్తామని జి ఓ నెంబర్ 3 తరహా మరో జి ఓ తెస్తామని హామీ ఇచ్చి దానిని విస్మరించి ఇచ్చిన డి ఎస్సీ నోటిఫికేషన్ తో గిరిజన ఉపాధ్యాయ అభ్యర్థులకు తీవ్ర నిరాశ తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు.
ఇంత అన్యాయం గిరిజనులకు జరుగుతున్న గిరిజన ఎమ్మెల్యే లు మౌనంగా ఉండడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేసారు.
రాష్ట్ర లోని మొత్తం గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ప్రకటించిన 881 పోస్టుల్లో
గిరిజనులకు 80
పోస్టులు కూడా రిజర్వు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసారు.
1986 మొదలు జి ఓ నెంబర్ 275 నుండి నిన్నటి జీవో నెంబర్ 3
వరకు ఉపాధ్యాయ నియామకాల్లో గిరిజన ప్రాంతంలో గిరిజనులకు మేలు జరిగిందని ఈ నోటిఫికేషన్ లో జి పి ఎస్ పాఠశాలలో పోస్టులు సైతం గిరిజనేతరులకు రిజర్వు చేసారని ఇంతకన్నా అన్యాయం మరొకటి లేదని అన్నారు.
కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గిరిజన ప్రత్యేక డి ఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు గిరిజన అభ్యర్డులతో భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు లో మంగళవారం అంతర్జాతీయ సాహితీ సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరులో జరగబోయే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు పోస్టరును సీలేరు గ్రామ సర్పంచ్ పాంగి దుర్జో మరియు జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు నూనె రమేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దుర్జో మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక చేస్తున్న సాహితీ సేవలను సామాజిక సేవలను కొనియాడారు.శ్రీశ్రీ కళావేదిక ఇటువంటి సాహితీ సేవలు మరిన్ని చేసి కవులను ప్రోత్సహించి తెలుగు భాష పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రామావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధికి సర్పంచ్ అభినందనలు తెలియజేసారు.ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు విజయవంతం కావాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో సీలేరు గ్రామ సచివాలయం సిబ్బంది, బత్తుల విజయకుమారి, జోరంగి అనుష్క, లింగేటి లోవ కుమారి,సోమేళ్ల రేవతి, సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.ద

## బియంఎస్ స్టీల్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా కొమ్మినేని శ్రీనివాసరావు నియామకం




**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 29**
ఏప్రిల్ 27 , 28వ తేదీలలో ఉక్కు నగరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాక్షేత్రంలో సిడబ్ల్యుసి1 లో బిఎంఎస్ స్టీల్ ఫెడరేషన్ త్రైవార్షిక సమావేశాలు ఘనంగా ముగిశాయి. విశాఖ ఉక్కును సైల్ లో కలపాలని నిర్వాసితులకు శాశ్వత న్యాయం చేయాలని ఇంకా అనేక తీర్మానాలు చేయడం జరిగింది రాబోయే మూడు సంవత్సరాలకు నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మినేని శ్రీనివాసరావు , అధ్యక్షుడుగా
రంజయ్ కుమార్ బొకారో నుంచి జనరల్ సెక్రెటరీ గా గురు ప్రసాద్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నుంచి మరొక సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉక్కు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించే దానికి ఫెడరేషన్ అధ్యక్షుడిగా నా వంతు బాధ్యత నిర్వహిస్తానని అన్నారు. జెర్రిపోతుల రమణ
ప్రధాన కార్యదర్శి
మండల రామస్వామి అధ్యక్షుడు
స్టీల్ బి ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పాఠశాలలకు పంపిణీ జరిగేలా ప్రణాళిక రూపొందించాలి

**మండల విద్యాశాఖ అధికారులు ప్రవీణ్ కుమార్, జగదీశ్వరి వెల్లడి.**



**వంగర. పెన్ పవర్ ఏప్రిల్ 29.** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర(ఎస్ ఆర్ కె వి ఎం) కిట్లు పంపిణీకి ప్రణాళిక రూపొందించాలని వంగర మండల విద్యాశాఖ-1 పి. ప్రవీణ్ కుమార్, ఎంఈఓ - 2 కే జగదీశ్వరి పేర్కొన్నారు. మంగళవారం వంగర మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్ ఆర్ కె వి ఎం పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్ లు,నోట్ పుస్తకాలు, గ్రాఫ్ బుక్ లు ,యూనిఫామ్ లు, షూస్, సాక్స్ లు ,బెల్టులు, బ్యాగులు, వంటి వస్తువులతో కూడిన కిట్లు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఈ కిట్లు జిల్లా నుంచి మండలానికికు వస్తాయన్నారు. మండలానికి వచ్చిన కిట్లు ప్రతి పాఠశాలకు సక్రమంగా పంపిణీ జరిగేటట్లు సిబ్బంది సరైన ప్రణాళికతో పనిచేయాలని ఎంఈఓ లు ప్రవీణ్ కుమార్, జగదీశ్వరిలు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కొప్పర హెచ్ఎం సత్యనారాయణ,మిస్ కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తవిటి నాయుడు, సిఆర్ఎంటి లు గణపతి, వాసు, అనురాధ, ప్రేమ్ కుమార్, శ్రీను,సాంబశివరావు, పిటిఐలు పోలినాయుడు, విజయ, గోపి, పారయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబివి స్కూల్ అదనపు గదులుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 29:** చోడవరం ఎమ్మెల్యే కేఎస్ ఎన్ ఎస్ రాజు నియోజకవర్గంలో రావికమతం మండలంలో గల గర్నికం గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం అదనపు గధులకు గాను సమగ్ర శిక్ష అభియాన్ నిధులు 164.05 లక్షల వ్యయం తో శంకుస్థాపన చేసారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు ,సర్పంచులు,ఎంపిటీసీలు,ఎన్డీఏ
నాయకులు,కార్యకర్తలు,అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఎన్.పి.సి.ఐ.ఎల్.ద్వారా సోలార్ విద్యుత్ ప్రోగ్రాం.





సర్పంచ్ నిమ్మక నీలావతి.

**గుమ్మలక్ష్మీపురం 29, ఏప్రిల్. పెన్ పవర్:**దుడ్డుఖల్లు పంచాయతీ లో ఎన్. పి.సి.ఐ.ఎల్ (సోలార్ ) ప్రోగ్రాం ద్వారా పంచాయితీలో ఉన్నటువంటి నాలుగు గ్రామాలకు సోలార్ విద్యుతీ దుడ్డుఖల్లు పంచాయితీ గ్రామ సర్పంచ్ నిమ్మక.నీలావతి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నీలావతి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్.పి.సి.ఐ.ఎల్ సోలార్ విద్యుత్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.
అంతేకాకుండా,భవిష్యత్తులో ప్రతి గ్రామంలో 50 సెంట్లు భూమిని సేకరించి, పీ.ఎం.సన్ గర్ ద్వారా ప్రతి గ్రామానికి ఇంటింటికి సోలార్ విద్యుత్ ని అందించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ తో పాటు, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు. నిమ్మక. సింహాచలం, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేశవ స్వామి గోపాల స్వామి అన్నదాన పథకానికి 20వేల విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 29:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామిఆలయం మంగళవారం వేకువ జామున స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు అత్యంత వైభవం గా నిర్వహించారు. కడియం మండలం జేగురుపాడుగ్రామానికి చెందిన కుమారి. ఆత్మకూరి జయసూర్య పద్మ దంపతులు కేశవ,గోపాల స్వామిని దర్శించుకొన్ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయం లో జరిగే నిత్య అన్నదాన పథకానికి.20,001రూ,విరాళం గా అందించారు. వీరిని వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ ఈ ఓ బి వెంకటరమణమూర్తి, స్వామి వారి చిత్ర పట్టం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రం తో సత్కరించారు.

## బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీలో సిగినాపల్లి రాంనగర్ కాలనీ మరియు బోర్రమామిడి గ్రామాలలో సౌర విద్యుత్తు ద్వారా ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీరు అందించేందుకు జల జీవన్ మిషన్ ద్వారా మంజూరైన బోరు పనులను స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మంజూరైన మంచినీటి పథకం ద్వారా గ్రామంలో మంచినీటి కష్టాలు తీరుతాయని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, పెద్దలు సాగిన సత్తిబాబు,శ్రీను, మహేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస పంచాయతీలో టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు జీకే వీధి మండలం పెదవలస పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.సీనియర్ నాయకులు కంకిపాటి గిరిబాబు,42వ బూత్ ఇన్చార్జి పంద్రా నూకరాజు,43వ బూత్ ఇన్చార్జి గడుతూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నవారికి పార్టీ పరంగా పలు బీమాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## జివీఎంసి మేయర్ ని కలిసిన రాష్ట్రగవర కార్పొరేషన్ డైరెక్టర్



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 29:**జివిఎంసి మేయర్ గ ఎన్నికైన పీలా. శ్రీనివాసరావు ను మంగళవారం ఉదయం చోడవరం మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,ఎక్స్ జడ్పిటిసి మచ్చరాజు తో కొంత మంది టీడీపీ నాయకులు మేయర్ కార్యాలయం లొ శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ ని కలిసిన వారిలో బొంతు ప్రభాకర్, సంతోష్ కుమార్, రాంబాబు తదితరులు ఉన్నారు.

# జే.ఏ.సీ సభను విజయవంతం చేయండి.



ఆదివాసి ఐక్య గిరిజన సంఘాలు జేఏసీ.

**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 29.పెన్ పవర్.** మండలంలో గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ మే 7వ తేదీన చేపట్టే ర్యాలీ మరియు బహిరంగ సభకు ఆదివాసి మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు గిరిజన సంఘ నాయకులు ఆదివాసి పెద్దలు మహిళలు జే.ఏ.సీ మన్యం జిల్లా వారు చేపట్టే కార్యక్రమానికి విచ్చేయాలని జే.ఏ.సీ సంఘ నాయకులు కోరారు.అనంతరం జే.ఏ.సీ నాయకులు మంగళవారం నాడు మీడియా ద్వారా మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజనులకు తీవ్రం నష్టం వాటిల్లిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి.రద్దయిన జీవో నెంబర్ 3.స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజనులు చేతే భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని. మరియు

గిరిజనుల కోసం ఐ.టి.డి.ఏ ద్వారా ప్రత్యేక డిఎస్సి ని ప్రకటించాలని. అలాగే

1/70 భూ బదలాయింపు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని.

ఆంధ్రప్రదేశ్ ట్రైబల్అడ్వైజర్ కమిటీ( టి.ఏ.సి) నీ తక్షణమే ఏర్పాటు చేయాలని. మరియు

ఐ.టి.డీ.ఏ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికి సంబంధించి తీర్మానాలు చేయాలని సంఘ నాయకులు అన్నారు.

నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగులు చేస్తున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి ఆ ధ్రువపత్రాలును రద్దు చేయాలని, కోరుతూ.

ఈ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పత్రికా ద్వారా గిరిజనులకు విజ్ఞప్తి చేస్తున్నామని గిరిజన సంఘం పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు.ఆరిక చంద్రశేఖర్.ఇంటికుప్పాల రామకృష్ణ. లొవరాజ్,సీతారాం,భూషణ్, తిరుపతి రావు. మరియు తదితరులు.పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఈ దేశ స్వతంత్రం కోసం పని చేసిన పార్టీ,

- స్వతంత్రం తరువాత దేశాన్ని పునర్నిర్మించిన పార్టీ
- పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను కండిస్తున్నాం
- విశాఖ కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి



పెన్ పవర్ ఏప్రిల్ 29:ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకుల మీద చేసిన వ్యాఖ్యలను కండిస్తునామని విశాఖ కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పహల్గామ్ తీవ్ర వాద దానిని కండించిందని, కేంద్ర ప్రభు త్వం తీసుకునే చర్యలకు పూర్తిగా సహకరిస్తా మని ప్రకటించిన పవన్ కళ్యాణ్ తెలివి లేకుండ వ్యక్తులు చేసారని, ఈ దుర్ఘటనను అడ్డు పెట్టు కొని పవన్ కళ్యణ్ రాజకీయం చేయాలనుకుం టున్నాడని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ లో ప్రజారాజ్యాన్ని విలీనం చేసి కాంగ్రెస్ లోనే కేంద్ర మంత్రిగా మీ అన్నయ్య చిరంజీవి పని చేసారని ఆ విషయాన్నీ గుర్తు చేసుకోవాలి, కాంగ్రెస్ ఈ దేశ స్వతంత్రం కోసం పని చేసిన పార్టీ, స్వతం త్రం తరువాత దేశాన్ని పునర్నిర్మించిన పార్టీ అని కాంగ్రెస్ గురించి అసలు పవన్ కళ్యాణ్ కి ఏం తెలుసని జగన్ మురారి అన్నారు. రాజకీయం కోసం, అధికారం కోసం ఇలాంటి సంఘటనలను వాడు కోవడం దురదృష్టకరమని ఆయన అన్నా రు. ప్రధాన మంత్రిగా మోదీ విఫలమ యారని, ప్రభుత్వం మరియు ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ ఘతన జరిగిందని, దానిని కప్పి పుచ్చుకో వడానికి మోదీ మరియు అతని మిత్రలు చాలా కష్టపడి ప్రజల ద్రుష్టి మల్లించే ప్రయత్నం చేస్తు న్నారని జగన్ మురారి ఆరోపించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని నలుగురికి గాయాలు....







**కురుపాం,పెన్ పవర్,ఏప్రిల్ -29,**పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం మొండెంఖల్ సమీపంలోని దొంతికొండ దగ్గర మంగళవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలయ్యాయి.

స్థానికులు వెంటనే ఫీడర్ అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించడంతో గాయాలైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫీడర్ అంబులెన్స్ లో తరలించి ప్రధమ చికిత్స అందించారు.గాయాలైన వారి లో

విజయ్ , జీవన్ , రాజు , సింగ అనే వ్యక్తులు ఉన్నారు.

ప్రధమ చికిత్స అందించిన అనంతరం ఇద్దరికీ భద్రగిరి హాస్పిటల్ కు, మిగతా ఇద్దరికీ పార్వతీపురం జిల్లా కేంద్ర హాస్పిటల్ కు తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. నీలకంఠాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని సందర్శించిన.ఎమ్మెల్యే. మరియు డి.సి.హెచ్.ఎస్.



**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్.29 పెన్ పవర్.**

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భద్రగిరి 50 పడకల ఆసుపత్రిని ప్రభుత్వ విప్ %ఌ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి తో కలిసి జిల్లా హాస్పటల్.కో-ఆర్డినేటర్ సర్వీసెస్. డాక్టర్.నాగశివజ్యోతి సందర్శించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు చేయడం జరిగిందని. అందుకుగాను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించటకై వచ్చామని ఆమె అన్నారు.

అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు మెరుగైన వైద్య సేవలుకోసం దూర ప్రాంతాలలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని ఈ తరుణంలో ఈ ప్రాంతంలో అన్ని సౌకర్యాలుతో వంద పడకల ఆసుపత్రి రావడం ఏజెన్సీ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రమ్య.రాజన్.మరియు మాజీ ఏ.ఎం.సి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కురుపాం కన్వీనర్. కొండయ్య.నాయకులు. బలరాం, రాజేష్, మన్మధరావు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లబురిడికి తాగునీరివ్వండి

- నీరు కొనుక్కునే దుస్థితి నుండి తప్పించండి
- వేసవి ఎద్దడిని దృష్టిలో పెట్టుకోరా
- గిరిజన గ్రామాలపై చిన్న చూపేలా
- ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాలి
- క్రమం తప్పకుండా క్లోరినేషన్ ఉండాలి
- పార్వతీపురం ఎంపీడీవోను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, ఏప్రిల్ -29.** పార్వతీపురం మండలంలోని తాళ్లబురుడి గ్రామాన్ని వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, జిల్లా నాయకులు కోలాకిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, మండల నాయకులు బి.రాంబాబు తదితరులు పార్వతీపురం ఎంపీడీవో గోర్జి రమేష్ ను కలిసి పార్వతీపురం మండలంలోని తాగునీటి సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మండలంలోని తాళ్ల బురిటితోపాటు పలు గ్రామాలను తాగునీటి సమస్య వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిలో భాగంగా తాళ్ల బురిడీ గ్రామంలోని పాత బజారు వీధి, మధ్య వీధి, దిగువ ఎస్సి వీధి, గొల్ల వీధి, శాలి వీధి, కాలనీ తదితర ప్రాంతాలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. చేసేదిలేక నేను కొనుక్కొని తాగుతున్నారన్నారు. తాళ్ల బురిడి గ్రామంతో పాటు మండలంలోని సంధివలస, ధోని గెడ్డ, ములగవలస, తొక్కుడు వలస కొత్తపాకలు, నోవవలస, కొత్త తాన్నవలస, చొక్కాపుగానివలస, బందలుప్పి, బుచ్చింపేట, మెట్టవలస, డీకే పట్నం, టేకులోవ తదితర గ్రామాలలో నీటి ఎద్దడి ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాగునీటి సమస్య ఆయా గ్రామాల్లో పరిష్కరించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలను తాగునీటి సమస్య వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గిరిజన గ్రామాలు అంటే చిన్న చూపేలని ప్రశ్నించారు. వేసవి రాకముందే నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మండువేసలో తాగునీరు లేకపోతే ప్రజలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. వేసవి రోగాలు రాకుండా నీటిని క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. అందరూ నీటిని కొనుక్కోలేరని, ఆర్థిక పరిస్థితి అందరికీ సహకరించదన్నారు. కాబట్టి తాగునీరు సరఫరా చేయాలన్నారు. తక్షణమే ఆయా గ్రామాల్లో నీటి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన ఎంపీడీవో తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# మే 31 నాటికి బాలలందరికీ ఆధార్ కార్డులు.

- జాయింటె కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 29 :** ఆధార్ లేని బాలలందరికీ మే 31 నాటికి ఆధార్ కార్డులను మంజూరుచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక మండల అధికారులు, ఐసీడిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0 - 6 ఏళ్లలోపు వయసు గల బాలలు 3,743 మంది ఉన్నారని, వీరికి జనన ధృవీకరణ పత్రాలు లేనందున ఆధార్ కార్డులు మంజూరుకాలేదని తెలిపారు. కావున వీరందరికీ ముందుగా జనన ధృవీకరణ పత్రాలను జారీచేయాలని, ఇందుకోసం ఆధార్ కార్డులు లేని బాలల జాబితాలను ఆయా మండలాలకు పంపడం జరిగిందని అన్నారు. పిల్లల జనన వివరాలు సంబంధిత అంగన్వాడీ కేంద్రాల్లో ఉంటాయని, ఆ జనన వివరాల ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పిల్లల గృహాలకు వెళ్లి తల్లితండ్రుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. ఈ ప్రక్రియ మే 2వ తేదీ నాటికి పూర్తికావాలని జెసీ ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పూర్తయ్యేలా ఎంపీడిఓలు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను డిజిటల్ అసిస్టెంట్లు ఎప్పటికపుడు నమోదు చేసి, మే 18 లోగా జనన ధృవీకరణ పత్రాలను మంజూరుచేయాలని తహశీల్ధార్లను ఆదేశించారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఆధార్ సిబ్బంది ఆయా మండలాల్లో ప్రత్యేక క్యాంపులను నిర్వహించి, ఆధార్ లేని బాలలందరికీ ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తిచేయడం జరుగుతుందని ఆమె వివరించారు. మే 31 నాటికి జిల్లాలోని 3,743 మందికి ఆధార్ కార్డులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాచిపెంటలో 989, కురుపాంలో 434 , గుమ్మలక్ష్మీపురంలో 277, మక్కువ, సాలూరు, సీతంపేట తదితర ప్రాంతాల్లో అధికంగా జనన ధృవీకరణ పత్రాల దరఖాస్తులు స్వీకరించాల్సి ఉందని, కావున సంబంధిత అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆమె పేర్కొన్నారు.

జనన ధృవీకరణ పత్రాలు, పింఛన్లు, గృహాలు, నీటి పన్ను, రీసర్వే తదితర అంశాలపై తహశీల్ధార్లు, ఎంపీడిఓలు, మండల వ్యవసాయ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, సీడీపీఓలతో కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి మంగళవారం ఆమె సమీక్షించారు.

ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ పేదల సేవలో భాగంగా యన్.టి.ఆర్.భరోసా పింఛన్లను మే 1వ తేదీ ఉదయం లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీకావాలని అన్నారు. ఇందుకు సంబంధించిన నగదును ఏప్రిల్ 30 నాటికి సిద్ధం చేసుకోవాలని, మే 1న ఉదయం 6.30గం.లకు పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు కూడా పాల్గొని నివేదికను అందించాలన్నారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి ఫిర్యాదులు అందరాదని, ఫిర్యాదులు వస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

గృహాల కొరకు వచ్చే దరఖాస్తులను సంబంధిత ఆన్ లైన్ పోర్టల్ నందు నమోదుచేయాలని, ప్రతీ దరఖాస్తును పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక, మండల కార్యాలయం, కలెక్టర్ కార్యాలయానికి చాలా వరకు దరఖాస్తులు వచ్చాయని, వాటిని కూడా ఆన్ లైన్ నందు నమోదుచేయాలని స్పష్టం చేసారు. ఇకపై గృహాల కొరకు వచ్చే దరఖాస్తులను పీజీఆర్ఎస్ నందు నమోదు చేయనవసరం లేదని, ప్రత్యేక ఆన్ లైన్ పోర్టల్ నందు నమోదుచేయాలని పేర్కొన్నారు.

వెబ్ ల్యాండ్ %-% 1 లోని వివరాల ఆధారంగా రీసర్వేలోని వివరాలను సరిచూసుకొని నమోదుచేయాలని అన్నారు. నీటి పన్ను వసూళ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలని, పోర్టల్ నందు అవకాశం కల్పించిన వెంటనే నమోదుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా.పి.ధర్మచంద్రారెడ్డి, డ్వామా, డిఆర్డీఏ, ఐసీడిఎస్ పీడీలు కె.రామచంద్రరావు, యం.సుధారాణి, డా. టి.కనకదుర్గ, తహశీల్దార్లు, ఎంపీడిఓలు, మండల వ్యవసాయ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉక్కుపాదం మోపాలని

- నేరాల నియంత్రణ,ఛేదనలో సి.సి కెమెరాలు ముఖ్య భూమిక
- ముఖ్య కూడళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 29 :**విజయనగరం జిల్లా జామి పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 29న ఆకస్మి కంగా సందర్శించి, స్టేషను ప్రాంగణంను పరిశీ లించి, పోలీసు స్టేషను రికార్డులు, సిడి ఫైల్స్ను తనిఖీ చేసి, స్టేషను ప్రాంగణంలో పార్కింగు చేసి ఉన్న వాహనాలు గురించి ఎస్ఐని అడిగి తెలుసుకొని, వాటిని త్వరితగతిన సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని అదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – నేరాల నియంత్రణ, ఛేదనలో సిసి కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నా రు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలోసాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని నియంత్రించాలన్నారు. అసాంఘిక కార్యకలాపా లు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయా లని, పేకాటలు, కోడి పందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేయాలని ఎస్ఐని జిల్లా ఎస్పీవకుల్ జిందల్ ఆదేశించారు.అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జామి పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించి, పార్కింగు చేసివున్న వాహనాలను పరిశీలించి, వాటిని ఏ కేసులో సీజ్ చేసారన్న విషయాలను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం చర్యలు చేపట్టి, వాటిని రిలీజ్ చేయాలని ఎస్ఐని ఆదేశించారు. రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏవిధంగారిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీ లించారు. జనరల్ డైరీ, సెంట్రీ బుక్కు, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబాస్ట్రాక్ట్, క్రైం చార్టు, సిడి ఫైల్స్ను జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. దర్యాప్తు లో ఉన్న కేసుల నీడి ఫైల్స్ను పరిశీలించి, దర్యా ప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలు సుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయా లని ఆదేశించారు. ఐటీ కేసుల్లో నిందితుల బ్యాంకు అకౌంట్స్ లో ఫ్రీజ్ చేసిన నగదు కోర్టు అనుమతితో బాధితులకు అందే విధంగా చర్య లు చేపట్టాలని ఎస్సై ని ఆదేశించారు. పోలీసు స్టేషనులో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నది, వారు ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నది ఎస్.ఐ.ని అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్ఐని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివా సరావు, ఎస్.కోట సర్కిల్ ఇన్స్పెక్టరు ఎల్.అప్ప లనాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, జామి ఎస్ఐ వై.వీర జనార్ధన్ మరియు జామి పోలీసు స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా రాకుండా చర్యలు తీసుకోవాలి ...

**ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి..**






**కురుపాం / సీతంపేట, (పార్వతీపురం మన్యం), ఏప్రిల్ 29 :** సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గ్రామాల్లో మలేరియా సోకకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మలేరియా నియంత్రణపై అన్ని శాఖల అధికారులతో ఐటిడిఏ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లో మలేరియా వ్యాప్తి ఎక్కువ ఉండే అవకాశం ఉంటుందని, దానిని నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. మలేరియా వ్యాధి వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు.

గ్రామాల్లో తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. మలేరియా పరీక్షలకు సంబంధించిన కిట్లను ఏ.ఎన్.ఎం.లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మలేరియా పాజిటివ్ వచ్చినవారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని వైద్య అధికారులకు సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తిని ఏరియా హాస్పిటల్ కి గానీ సీహెచ్ సీకి గాని వెంటనే రిఫర్ చేయకుండా పీహెచ్ సీ స్థాయిలో చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.

పీహెచ్ సీల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పూర్తి కొరత ఉన్న పీహెచ్ సీలకు ఐటీడీఏ ద్వారా సరఫరా చేస్తామని పీవో అన్నారు.

అన్ని గ్రామాల్లో మలాతీయన్ స్ప్రేయింగ్ చేయించాలని మలేరియా సిబ్బందికి సూచించారు. స్ప్రేయింగ్ ను మలేరియా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. మలేరియా పాజిటివ్ వచ్చిన వ్యక్తితోపాటు ఇరువైపులా 10 కుటుంబాలకు చెందిన వ్యక్తులకు మలేరియా టెస్టులు చేయాలని అన్నారు.

పరిసరాలలో ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. మైనింగ్ జరిగే అటవీ ప్రాంతాల్లో కొండను తవ్వేటప్పుడు ఏర్పడిన లోతుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని, వాటిని నివారించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ వో కె.విజయ పార్వతి, డిఎంవో, 4 మండలాల ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, సిడిపిఓలు, మలేరియా సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పివిటిజి లకు ఆధార్ కార్డులు అందించండి

● తహసీల్దార్ టి.రామకృష్ణ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలంలో అధిక శాతం పివిటిజిలకు ఆధార్ కార్డులు లేవని వాటిని అందించడానికి వీఆర్వోలు, విలేజ్ రెవెన్యూ సహాయకులు సహకారాలు తప్పనిసరి అని గూడెం కొత్త వీధి మండల తాహసిల్దార్ టి. రామకృష్ణ అన్నారు.మండల కేంద్రంలోని వీఆర్వోలకు విఎస్ లకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఆధార్ కార్డులు సకాలంలో అందజేయడానికి డోమసైల్ సర్టిఫికెట్ ఇచ్చి ఆధార్ కార్డులు తీయించాలని,అలాగే మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఎంక్రొచ్మెంట్ జరిగినట్లు గుర్తించడమైందని,ముఖ్యంగా జీకే వీధి రహదారి వైపు గుర్తించటం జరిగిందని, జీవో ఎంఎస్ నెంబర్ 23 ప్రకారం ఎవరైనా ఇళ్ల పట్టాలు ఇండ్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడమైందని అలాగే మండలంలో మ్యుటేషన్ పనులను వేగవంతంగా చేయాలని తాహసిల్దార్ రామకృష్ణ వీఆర్వోలను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు ధుమంతి సత్యనారాయణ,సీతారాం, ఆర్ఐ మహాదేవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సామాజిక మౌలిక సదుపాయాలు





**పారిశుధ్యం, తాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించండి.**

**భక్తుల సౌకర్యార్థం 193 పాయింట్లలో తాగు నీరు,పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక టాయి లెట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు**

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 29:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువం టి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ , తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అవసరమగు ఏర్పాటును సక్రమంగా జరిగేట ట్లు చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరా వు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మం గళవారం ఆయన ఏప్రిల్ 30 బుధవారం జరిగే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా జీవీఎంసీ అధికా రులతో కలిసి సింహాచలం కొండపై జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నగర మేయర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భం గా లక్షలాదిమంది భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ తాగునీరు, పారిశుద్ధ్యం మొదలైన ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. 8వ జోన్ 98 వార్డు పరిధిలోని దేవస్థానం పరిసర ప్రాంతాలైన 9చోట్ల రాజగోపురం ,పి ఆర్ ఓ ఆఫీస్,అన్నదానం ,తొలి పావంచ మార్గం, అడివివరం కూడలి వరకు పారిశుధ్య పనులు నిర్వహించుటకు 1350 మంది పారిశుధ్య కార్మికులు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు మూడు రోజులలో ఆరు షిఫ్టుల ద్వారా సేవలు అందిస్తారని అలాగే అన్ని ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే సిబ్బంది డ్రెస్ కోడ్ తో మంచి సేవలు అందించాలని, సిబ్బంది సక్రమంగా పని చేసేందుకు ముగ్గురు పర్యవేక్షకులను ఏర్పాటు చేయాలని అలాగే వారిపై ఒక కంట్రోలింగ్ ఆఫీసర్ను ఉన్న పర్యవేక్షకులకు అదనంగా ఏర్పాటు చేయాలని, ఈ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారులకు అదనపు వైర్లెస్ సెట్ లను సమకూర్చాలని, అలాగే సింహాచలం కొండపై తాగునీరు కొరకు ఇబ్బంది లేకుండా అదనంగా ఆరు నీటి ట్యాంకర్ల ను స్టాండ్ బై ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధి కారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లను మేయర్ ఆదేశించారు. చందనోత్సవం సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 193 పాయింట్లలో 20 లీటర్లు చొప్పున 5600 వాటర్ కేన్లను ఏర్పాటు చేయడంతో పాటు 56 వేలు అర లీటర్ వాటర్ బోటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 21 ప్రాంతాలలో 401 తాత్కాలిక టాయిలెట్లు, 5 మొబైల్ టాయిలెట్లు,5 డంపర్ బిన్లు 20 కంపాక్టర్ బిన్నులు 60 లీటర్ల తో ఉన్న 130 బిన్నులు మరియు భక్తుల ఆరోగ్యరీత్యా వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులోకి ఉంచామని మేయర్ తెలిపారు. సింహాచలం పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అనంతరం సేవలకు సిద్ధంగా ఉన్న జీవీఎంసీ ఏర్పాటు చేసిన సిబ్బందితో మాట్లాడుతూ సేవలులో అలసత్వం వహించకుండా వారు అందించే సేవ భక్తి మార్గంగా ఉండాలంటూ సూచిస్తూ, వారికి అవసరమగు వాటిని ఏర్పాటు చేయాలని , ఈ చందన సు కార్యక్రమంలో జీవీఎంసీ చేస్తున్న ఏర్పాటు ఇబ్బందులు లేకుండా ప్రజల సౌకర్యార్థం చేస్తున్న సేవలను నిత్యం పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లను చేయాలని ప్రధాన వైద్యాధికారికి , ఇతర అధికారులకు మేయర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ టి శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, బి.రాము, డిసిఆర్ ఎస్ .శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కేవీఎన్ రవి,, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, శాంతిరాజ్, మురళీకృష్ణ, ఏసీపి శాస్త్రి , అందరు సహాయక వైద్యాధికా రులు , 98వ వార్డు కార్పొరేటర్ వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులకు ఈ కేవైసీ అప్డేట్ గడువు పొడగించాలి

**జీకే బీజేపీ మండల అధ్యక్షులు కాకూరు శేఖర్**



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఏప్రిల్ 29:** ఉచిత రేషన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలకు ఈకేవైసీ తప్పనిసరి చేస్తూ ఈనెల 30 తారీఖు చివరి తేదీ అని ప్రభుత్వం గడువు విధించిందని ఈ గడువును మరో 15 రోజులు పొడిగించాలని గూడెం కొత్త వీధి మండల బిజెపి అధ్యక్షులు కాకూరు శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో గత నెల రోజులుగా కురుస్తున్న గాలివానలకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఆధార్ కేంద్రాలలో టెక్నికల్ ప్రాబ్లం ఏర్పడటం వలన ఈకేవైసీ నమోదు చేసుకోలేకపోతున్నారని, ఆధార్ అప్డేట్ లో అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. సేల్స్ మాన్లు, ఎండియు ఆపరేటర్లు, డీలర్లు ఆధార్ అప్డేట్ అయిన వాళ్లకు ఈ కేవైసీ చేస్తూనే ఉన్నారని, పాఠశాలలో పిల్లలకు స్కూళ్లకు సెలవులు ఈ నెల 23 వరకు కావటంతో పిల్లలు పాఠశాలల్లో ఉండిపోవటంతో ఆధార్ అప్డేట్ చేసుకోవడం కుదరలేదని అన్నారు. ఈ కేవైసీ అప్డేట్ చేసుకోకపోతే ప్రభుత్వ పథకాలు రేషన్ బియ్యం నిలిపివేస్తారని ప్రచారం జరగటంతో ఈ కేవైసీ నమోదు చేసుకొని వాళ్ళు అప్డేట్ చేసుకొని వాళ్ళు గూడెం కొత్త వీధి సచివాలయానికి, దామనాపల్లి సచివాలయానికి రావడంతో అందరికీ ఒకేసారి అప్డేట్ చేయటం కుదరలేదని, అలాగే మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కరెంటు అంతరాయం వలన దామనాపల్లి సచివాలయంలో నిర్వహించిన తాత్కాలిక ఆధార్ కేంద్రంలో ఆధార్ సేవలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. కావున ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి ఆధార్ అప్డేట్ మరియు ఈ కేవైసీ నమోదు చేయించుకొని వారికి వాటిని పూర్తి చేయటానికి మరో 15 రోజుల గడువు ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షులు కోరారు.

## ఔట్సోర్సింగ్ ఉపాధి భారత రాజ్యాంగం

**పారిశ్రామిక న్యాయ శాస్త్రానికి విరుద్ధం పరిశోధనకు గాను**

**బొటుకు రమేష్ బాబుకు డాక్టరేట్**




**ఏ.యు.పెన్ పవర్ ఏప్రిల్ 29 :**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లాకళాశాలలో పిహెచ్డి విద్యార్థి అయినట్టుకు రమేష్ బాబుకు "ఔట్సో ర్సింగ్ ఉపాధి భారత రాజ్యాంగం మరియు పారిశ్రామిక న్యాయ శాస్త్రానికి విరుద్ధం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది . పరిశోధనకు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయ లక్ష్మి గైడ్ మరియు రీసెర్చ్ డైరెక్టర్ గా మార్గనిర్దేశం చేశారు. వీరి పరిశోదన ప్రభుత్వ రంగ మరియు ప్రభుత్వ నిధులతో పనిచేసి సంస్థలలోని కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్స్ ఉద్యోగుల స్థితిగతులపై దృష్టి సారించింది, అనుభవపూర్వక అధ్యయనం ద్వారా ఈ ఉద్యోగులు తరచుగా యజమానులచే తీవ్రంగా దోపిడీ చేయబడుతున్నారని, చట్టబద్ధమైన ప్రయోజనాలు మరియు సామాజిక రక్షణను పొందలేకపోతున్నారని గుర్తించింది. అవుట్సో ర్సింగ్ పద్ధతిపై నియామకం ఉద్యోగుల మరి యు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితాలకు హానికరమని, వారి జీవించే హక్కు మరియు గౌరవాన్ని దెబ్బతీస్తుందని అధ్యయ నం వెల్లడించింది. ఔట్ సోర్సింగ్ వ్యవస్థ తరచు గా ఒక మోసపూరితమైనదని, కార్మికులను దేవిడీ చేస్తుందని మరియు వారికి సరైన ప్రయో జనాలను నిరాకరిస్తుందని న్యాయవ్య వస్థ ఎత్తి చూపిందని అధ్యయనం వెల్లడించింది. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయడానికి, కనీస వేతనాలు, సకాలంలో వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్యం, వైకల్యం మరియు వృద్ధాప్య కాలంలో రక్షణను పరిరక్షించే చట్టాలు ఉన్నప్ప టికీ, ఎంతోమంది ఉద్యోగులకు ఈ నిబంధనలు అందుబాటులో లేవని అధ్యయనం పేర్కొంది. ఈ ఉద్యోగులు సమాన అర్హతలు కలిగి ఉన్న ప్పటికీ, ఒకే విధమైన పనిచేస్తున్నప్పటికీ జీతా లలోను మరియు సౌకర్యాలలోను రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినపుడు ఎంతో వివక్షకు గురవుతున్నట్లు ఈ అధ్యయనంలో వెల్లడైంది. పరిశోదనా సంస్థలలో రెగ్యులర్లు ఉద్యోగులకు అందిస్తున్న సంస్థాగత డిస్పెన్సరీ, ఉచిత రవా ణా సౌకర్యాలు, రిస్క్ అలవెన్సు వీరికి అర్హత లేదు. మహిళా కార్మికులను వారి ప్రసూతి కాలంలో తొలగించే సందర్భాలు ఉన్నాయి. ఈ విధానం ద్వారా ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కలిగిన ఎస్ సి, ఎస్ టీ, బీసీ, వికలాంగులు, మహిళలు అవకాశాలు కోల్పోతున్నారని, రాజ్యాంగం వారికి ప్రసాదించిన హక్కులు నిర్వీర్యమయ్యే పరిస్థితి వారి పురోగతికి అవరోదం వాటిల్లే ప్రమాదముందని ఉందని అధ్యయనం వెల్లడించింది. అంతేకాకుండా చట్టబద్దంగా ఏర్పడిన పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి వ్యవస్థల ద్వారా నియామకాలు తక్కువ అయ్యాయని, అవి ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అధ్యయనం పేర్కొంది. అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రాజ్యాంగం మరియు కాంట్రాక్ట్ లేబర్ (నియంత్రణ మరియు రద్దు) (సిఐఆర్ఏ చట్టం) నిబంధనలకు విరుద్ధమని పరిశోధన తేల్చింది. కార్మికులపై దాని ప్రతికూల ప్రభావం మరియు రాజ్యాంగ మరియు చట్టపరమైన నిబంధనల ఉల్లంఘన దృష్ట్యా, అవుటోసోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని పరిశోధన సూచించింది. తాత్కాలిక ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన చట్టబద్ధమైన విదానాలు మరియు నిబంధనల ను సక్రమంగా అమలు చేసేలా చూసుకోవ డానికి ఒక బలమైన యంత్రాంగాన్ని అధ్యయ నం సూచించింది.

## పదవ తరగతి ఉత్తీర్ణ విద్యార్ధులకు ఘంటా ట్రస్ట్ బహుమతులు

● భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: గంటా రవితేజ





**భీమిలి, ఏప్రిల్ 29 (పెన్ పవర్):**భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు యువ నాయకుడు గంటా రవితేజ, భీమిలి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు.

గంటా నారాయణమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున మండల మరియు జోన్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.5,000/-, రూ.3,000/-, రూ.2,000/-ల చొప్పున బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లి సాంకేతిక రంగం సహా వివిధ నైపుణ్యాల్లో నిపుణత సాధించాలని, రాష్ట్రానికి మరియు దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పద్మనాభం, ఆనందపురం, భీమిలి రూరల్ మండలాల జోన్ 1 మరియు జోన్ 2 ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎ.యు.ఉపకులపతి తో మిజోరం వర్సిటీ విద్యార్థులు



**ఎ యు. పెన్ పవర్ ఏప్రిల్ 29 :**ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మిజోరం యూనివ ర్సిటీకి చెందిన సోషల్ వర్క్ విభాగ విద్యార్థులు సందర్శించారు. మంగళవారం ఉదయం ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ను వా రు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ఉపకులపతి ప్రత్యేకంగా మాట్లాడారు . సమాజంతో నేరుగా అనుబంధం కలిగి ఉండే విభాగంగా సోషల్ వర్క్ నిలు స్తుందని చెప్పారు.సమాజంలో విభిన్న వర్గాల ప్రజలను, వారి సమస్యలను పరిశీలించడం, పరిష్కారాల చూపడం, సమాజ అభివృద్ధికి తోడ్పడే దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల బృందానికి మిజోరాం యూనివర్సిటీ ప్రొఫెసర్ కొట్టు శేఖర్ సారథ్యం వహించారు.

ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 29:-** చింతపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడుకిలోపూర్ణచంద్రరావు అధ్యక్షతన చింతపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ పంచాయితీ కమిటీని ఎన్నుకోవడంజరిగిందిగ్రామకమిటీఅధ్యక్షుడుగా రీమల ఆనంద్ఏకగ్రీవంగాగ్రామఅధ్యక్షుడిగాఎన్నుకోవడం జరిగింది వైస్ ప్రెసిడెంట్ గాంధీ పడాల్ ప్రధానకార్యదర్శి అరసవల్లి అనిల్ కుమార్ కోశాధికారి కిమ్ముడు అప్పారావు కార్యదర్శి రుత్తల అర్జున్ కార్యదర్శి బేత నూక రత్నం కార్యదర్శి షేక్ ఖాసిం వల్లి సహాయ కార్యదర్శి కొర్ర చిన్నగోవింద్ డొక్క చంప కిలో సుబ్బారావు ఈకార్యక్రమానికి సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు పెద్దరెడ్ల బేతాళుడు అరుకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం పీసా కమిటీ ఉపాధ్యక్షులు దూళి రామకృష్ణ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బాయి నాయుడు కేశవ, మంగులు, సుబ్బారావు, గోసిరెడ్డిసోమేశ్,పౌలు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది

## వెనుకబడిన ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన చంద్రబాబు: కలిశెట్టి అప్పలనాయుడు

వైసీపీ హయాంలో భూదందాలు, పరిశ్రమల కరవు -కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారుల విశ్వాసం



**విశాఖ దక్షిణం, ఏప్రిల్ 29 (పెన్ పవర్):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉత్తరాంధ్ర తీవ్రంగా నష్టపోయిందని, అయితే టిడిపి నేతృత్వంలో అదే ఉత్తరాంధ్ర ఇప్పుడు వేగంగా అభివృద్ధి బాట పట్టిందని విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. విశాఖ దక్షిణంలోని సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఉత్తరాంధ్ర అంటే ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం. కానీ ప్రస్తుతం ఎయిర్‌పోర్టు నిర్మాణం, జాతీయ రహదారుల విస్తరణ వంటి మౌలిక సదుపాయాల ద్వారా ఇది అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మారుతోంది. వైసీపీ ప్రభుత్వం ప్రాకృతిక వనరులను ధ్వంసం చేసి, భూకబ్జాలు, భూ దందాల పాలైంది. శారదా పీఠానికి చెందిన భూములపై కూడా దాడి జరిగిందని" ఆరోపించారు.

అప్పలనాయుడు మాట్లాడుతూ, "ఋషికొండను ధ్వంసం చేయడం, ఒక్క పరిశ్రమ కూడా రాకపోవడం వైసీపీ పాలనలో విఫలతలకు నిదర్శనం. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ఐటీ కంపెనీలు విశాఖను దిశగా వచ్చేలా కృషి జరుగుతోంది. అనకాపల్లిలో ఆర్సెలరీ మెటల్ వంటి పరిశ్రమలు రాబోతున్నాయి" అన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూదందాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, ప్రజల ప్రయోజనాలే మా కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. "ప్రభుత్వం అర్ధరాత్రి జీవోలు తీసే పరిపాలన చేయదు. అసత్య ఆరోపణలు మానుకోవాలి. రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్షంగా సహకరించాలి" అని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్, బల్లవరపు చిన్ని, వారాడ సంతోష్ పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాల పది టాపర్లకు సత్కారం



- కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ సత్తి సుబ్బన్ రెడ్డి

**పెనుమంట్ర,పెన్ పవర్, ఏప్రిల్-29:**మండలంలోని మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి పది పరీక్షలలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన సిహెచ్ ప్రణిత (589), కె సింధు భవిత (582), కండవల్లి చారిటబుల్ ట్రస్ట్ నందు మంగళవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బద్దిరెడ్డి శ్రీనివాస్, ట్రస్ట్ ఫౌండర్ అయిన సత్తి సుబ్బన్న రెడ్డి ట్రస్ట్ ట్రెజరర్ సత్తి సత్యనారాయణ రెడ్డి ట్రస్ట్ సభ్యులు వీరికి చిరు సత్కారం చేయడం జరిగింది. అదే విధంగా ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ లో ఉచిత కుట్టు మిషన్, జ్యూట్ బ్యాగ్ శిక్షణలో తర్ఫీదు పొందిన వారు తయారు చేయబడిన హ్యాండ్ బ్యాగ్స్ మరియు పర్సులను మెమెంటోలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బదిరెడ్డి శ్రీనివాస్, ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడైనటువంటి జి రామారెడ్డి వివేకానంద స్కూల్ డైరెక్టర్ గా పిల్లలను ఎంతో ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లడానికి కృషి చేయడం పట్ల ఆనందిస్తున్నామని తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ జి రామారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఇంతటి సత్కారం చేసినందుకు ఖండవల్లి కిషోర్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ జ్యూట్ బ్యాగ్ టీచర్ తులసి, కుట్టుమిషన్ టీచర్ భవ్య, భవాని, కళ్యాణి, నాగ వరలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మజ్జిగ చలివేంద్రం ప్రారంభం...



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్29:** మండల కేంద్రమైనఅడ్డతీగల లో మంగళవారం వారపు సంత కావడంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు,బిజెపి పార్టీ అరకు పార్లమెంటరీ కన్వీనర్ బొమ్మిడి.భారతి 60 లీటర్లు పెరుగు అందజేశారు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బొమ్మిడి. భారతి చేతుల మీదగా ప్రారంభించారు.ఎండలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు,మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల.జయరాం, పొడుగు.సాయి,ముత్యాల.సురేష్ , చెన్నారెడ్డి,అప్పాజీ,వెంకన్న అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల.శ్రీనివాస్,ముర్ల. సత్యవతి, చదువుల.రామకృష్ణ, గుంజిగడ్డ.ఏసు,గుంజిగడ్డ. చిన్ని,చిట్టిబాబు,రాజేశ్వరరావు,గొల్ల బాబు,రాఘవ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులుగా పాక ఎంపిక పట్ల హర్షం



**పెనుమంట్ర, పెన్ పవర్,ఏప్రిల్-29:**బిజెపి సీనియర్ నాయకులు పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యులు గా కూటమి తరపున ఎంపిక చేయడం పట్ల ఆచంట మండల బిజెపి అధ్యక్షులు నేదునూరి శ్రీనుబాబు,సీనియర్ నాయకులు ముచ్చర్ల నాగసుబ్బారావు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి సంస్థాగత నిర్మాణం కోసం పాటుపడ్డారని1980 నుండి బిజెపి లో కొనసాగుతూ పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలకు తెలియజెప్పడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ఆయన పార్టీ కి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా కేంద్ర పార్టీ రాజ్యసభకు ఎంపిక చేయడం అభినందనీయం అన్నారు. సాదారణ కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ లో ఏవిధమైన ప్రాధాన్యత ఉంటుందో మరొక్కసారి నిరూపితమైనదని అన్నారు.

## పార్టీలో కష్టపడి పని చేసే వారికే సముచిత స్థానం





-పార్టీని బలోపేతం చేసేందుకుతమ వంతు కృషి చేయాలి.

-వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి,పెన్ పవర్,ఏప్రియల్ 29:**పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవరర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం నివాసంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీగా దాడిశెట్టి నూకాపతిరావు నియమితులైన సందర్భంగా ముద్రగడ గిరిబాబును కలసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ పార్టీలో పదవుల పొందిన ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులతో మమేకమై పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులెత్తేసారనే విషయాన్ని గ్రామస్థాయిలో కూటమి నాయకులు పర్యటించినప్పుడు ఎండగట్టాలన్నారు. రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ కార్యదర్శిగా నియమితులైన దాడిశెట్టి నూకాపతిరావు మాట్లాడుతూ పార్టీ పదవికి కృషి చేసిన వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిశెట్టి నాని, సర్పంచ్ ఏపూరి రామారావు, తటవర్తి రామన్నదొర, బత్తుల నాగార్జున, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, కొండి శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షులుగా బ్రహ్మాజీరావు.



**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 29:**రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షుడిగా తోగరు బ్రహ్మాజీరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులుగా కాపు కళ్యాణ మండపం స్థల దాత అరిగెల నాగేశ్వరరావు,పెమ్మన బోయిన సత్యనారాయణలు మంగళవారం రామచంద్రపురం పట్టణంలోని ఆరిగేల వీర రాఘవలు కృష్ణవేణి కాపు కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో తోలుత కాపు సంఘం చేపట్టవలసిన విధివిధానాలపై రామచంద్రపురం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కాపు సంఘం అభివృద్ధి కొరకు పలు సూచనలు చేశారు.తదుపరి ఉపాధ్యక్షులుగా మట్ట దుర్గారావు,అక్కిరెడ్డి శ్రీను,ఆకుల పెద్ద,సెక్రటరీగా పిట్టా నాని,ట్రెజరర్ అంకం శ్రీనివాస్,సలహాదారులుగా

పోలిశెట్టి శ్రీనివాస్,నారపరెడ్డి బలరాం, పెంటపాటి శ్రీను,పసుపులేటి సత్తిబాబు,వడ్డీ ఉదయభాను,పోతంశెట్టి కృష్ణ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం కాపు సంఘానికి కులానికి మంచి పేరు తీసుకురావాలని సమాజంలో ఇతర కులాల నుండి గుర్తింపు తీసుకువచ్చి మంచి కులంగా పేరు తెచ్చుకోవాలని సూచించారు.తాను మండపేటలో పోటీ చేసినప్పటికీ రామచంద్రపురం నియోజవర్గం తనకు రాజకీయం అని ఇది నేను ఎక్కడికి వెళ్ళినా గుర్తుంచుకుంటానని అన్నారు.కాపు సంఘ అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 29 :**జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో కొలువైన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం సందర్శించారు. స్వామివార్ని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ శ్రీ ఆంజనేయస్వామి వార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజా ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ మండపం వద్ద అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:**రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రైతు నేస్తంలో భాగముగా మండల కేంద్రమైన ఆలమూరులో వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం ఐదుగురు లబ్ధిదారులకు సబ్సిడీ పవర్ టిల్లర్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మెకానికల్ పరికరాల వినియోగం పెరిగితే రైతుల ఆదాయం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో సబ్సిడీపై పవర్ టిల్లర్‌లను అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి అధిక దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని హామీ ఇచ్చారు. ఈ తరహా మరిన్ని పథకాలను త్వరలో తీసుకువస్తామని తెలిపారు. అనంతరం గుమ్మిలేరు గ్రామంలో ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పలువురు అధికారులతో సెల్ ఫోన్లో సంభాషించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యకమములో వ్యవసాయశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో విపరీతమైన నష్టం





**గోపాలపురం పెన్ పవర్ ఏప్రిల్ 29 :**మెట్ట ప్రాంతంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం ఈదురు గాలులకు విపరీతమైన నష్టం వాటిల్లిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుతం అన్ని రకాల పంటలు చేతుకు వచ్చే తరుణం కావడంతో కురుస్తున్న వర్షాలు, గాలులు వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని అంటున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్య పంటైన పొగాకు కొన్ని చోట్ల రైతులు ఆరు బయట ఉంచే పరిస్థితి. ఈ అకాల గాలులు, వర్షం వలన పొగాకు తడుస్తుందేమోనని భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు. కమ్ముకున్న మేఘాలు, అకాల వర్షం గాలులను చూసి హుటాహుటిన పొగాకును సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకున్నారు. ఇక మామిడికాయల విషయానికొస్తే కొన్నిచోట్ల మాత్రమే చెట్లు కాయలు కాసాయి. గతంలో వచ్చిన గాలులకు కొన్ని కాయలు రాలిపోయాయి. ఉన్న వాటిని రైతులు దక్కించుకుందామని చూస్తున్నారు. ఈ తరుణంలో వీచిన గాలి వలన మామిడి కాయలు రాలిపోయే పరిస్థితి. ధాన్యం విషయానికొస్తే రైతులు యంత్రాల ద్వారా చేను కోసి ఆ ధాన్యాన్ని ఆరుబయట ఆరుబయట రహదారుల వెంబడి వాటిని ఆరబెడుతున్నారు. అలాగే మొక్క జొన్నలు సైతం అదే పరిస్థితి. ఈ గాలులు వర్షం కారణంగా రైతులు అవి తడవకుండా వాటిపై బరకాలు, టార్పన్ లు కప్పి తడవకుండా జాగ్రత్త చేసుకుంటున్నారు. అందుబాటులో లేని కొందరు రైతులు అయితే చేసేది లేక చేతికి వచ్చిన పంట తడుస్తుంటే చూస్తూ బాధపడుతున్నారు. కళ్ళ ఎదుట ఆరపెట్టిన ధాన్యం మొక్కజొన్నలు తడుస్తుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు. ఇక అపరాల విషయానికొస్తే అక్కడక్కడ మినుము, వేరుశనగ తోటలను పీకి పొలాల్లో ఎండబెట్టారు. ఈ వర్షానికి కాస్తా అవి తడిసిపోయాయి. అలాగే మొక్కజొన్న తోటలు నేలకొరిగాయి. అలాగే క కళ్ళలలో ఉన్న ఎండుమిర్చి సైతం తడిచి ముద్ద అయ్యే ప్రమాదం ఉంది. ఇది ఇలా ఉంటే పగలంతా తీవ్రమైన ఎండ ఉక్కపోతలు ఉండి సాయంత్రం సమయంలో ఆకాశం ఒక్కసారిగా మేఘమృతమై మబ్బులు కమ్ముకున్నాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం వచ్చింది.

**కరెంట్ కష్టాలు అంధకారంలో గ్రామాలు...**

భారీగా వీచిన ఈదురు గాలిల వలన చెట్లు విద్యుత్ వైర్లపై విరిగిపడటంతో కొన్నిచోట్ల స్తంభాలు నేలకొరిగాయి, విద్యుత్ వైర్లు తెగి క్రింద పడ్డాయి. దీనితో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకవైపు ఆకాశంలో కమ్ముకున్న మేఘాలు మరొకవైపు విద్యుత్ సరఫరాల అంతరాయం వెరచి గ్రామాలు అంధకారంలో మునిగిపోయాయి. చుట్టూ చీకట్లు అలుముకోవడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావడానికి భయపడుతున్నారు. ఇది ఇలా ఉంటే ఈ ఏడాది మార్చ్ చివరి నుండి ఏప్రిల్ వరకు వాతావరణంలో మార్పులు సంభవించి తరచూ ఆకాశం మేఘమృతమై ఈదురు గాలులతో కూడిన వర్షాలు రావడం పరిపాటిగా మారింది.





## నాటు సారా నిర్మూలనకై ఎక్సైజ్ పోలీసులు ఉక్కు పాదం





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:29:**మండలంలో రేచర్ల గ్రామంలో ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీన పరుచుకుని మరియు యాభై లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి బాణావతి సాయి అని వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినారని చింతలపూడి ఎక్సైజ్ సి ఐ. పి అశోక్ తెలిపినారు, నాటు సారాయి నిర్మూలనకై నవోదయం 2.0 ఎంపీడీఓ, ఎమ్మార్వో సంబంధిత సిబ్బంది గ్రామస్తులతో నిర్వహించడమైనది. ఈ దాడులలో కార్యక్రమంలో ఎస్సై. జే జగ్గారావు కానిస్టేబుల్స్ మూర్తి, రమేష్ పాల్గొన్నారు.

## పట్టణం లో అభివృద్ధి పై ధ్రుష్టి పెట్టాలి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:29:**మున్సిపల్ కార్యాలయం లో రెన్నోవేషన్ కార్యక్రమానికి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు,

మున్సిపల్ కార్యాలయం, వార్డు సచివాలయము విడివిడిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని రోషన్ కుమార్ తెలిపారు,పట్టణంలో పారిశుధ్యం ఇతర అభివృద్ధి పనులపై దృష్టి కేంద్రీకరించాలని రోషన్ కుమార్ కమిషనర్ రాంబాబు ను ఆదేశించారు.

## మంత్రి కొలుసు పార్ధసారధి ఆదేశాలతో క్యాడర్ సమావేశం



**నూజివీడు, పెన్ పవర్, ఏప్రిల్:29:**మే నెల రెండవ తేదీన జరగబోయే అమరావతి పున ప్రారంభ పనులకు ముఖ్య అతిధిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలిరావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ పరిశీలకులు దాసరి శ్యామ్ చంద్ర శేషు కోరారు,

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంత్రి కొలుసు పార్ధసారధి సూచనలతో మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి భాగస్వామ్యం కావాలని మంత్రి పార్ధసారథి గౌరవం నిలబెట్టేలా అత్యధికంగా తరలిరావాలని కోరారు,

అనంతరం ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన కర్నాటి రంగమ్మకు 2.5 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్వోసిని అందించారు,

ఈ కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు ముసునూరు రాజా, చిట్టినేని శివరామకృష్ణ, చెరుకూరి దుర్గా ప్రసాద్, వై నాని, నక్కనబోయిన వేణు, జలసూత్రం వంశీకృష్ణ, అరెపల్లి శ్రీనివాస్, గౌరిశ్రీ, రాజశేఖర్, యణమందుల వాసు, బెక్కం గోపి, ముద్దగాని గిరిబాబు, తిరుమలశెట్టి ప్రదీప్ కుమార్, పల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కాలేజీలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 29 :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల( బాలికలు) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్ రామకృష్ణ తెలిపారు.

మండలంలోని పి ఎర్రగొండ గురుకుల కళాశాల నందు ఎంపీసీ, బైపీసీ 40 సీట్లు కలవని తెలిపారు. 36 సీట్లు ఎస్టీ బాలికలకు రిజర్వు కాగా ఓసీకి ఒకటి, బీసీకి ఒకటి, ఎస్సీకి ఒకటి, ఏఈ క్యులకు ఒకటి కలవని తెలిపారు.

పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు నేరుగా లేదా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఐడియల్ యూత్ మూవ్మెంట్ ఆద్వర్యంలో.వైద్య శిబిరం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 29:**ఐడియల్ యూత్ మూవ్మెంట్( ఐ వై ఏం) ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ ఆల్ అమీనా మస్జిద్ వద్ద మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 100 మంది ఈ క్యాంప్ ద్వారా సేవలు పొందారని ఐ వై ఏం స్థానిక అధ్యక్షులు అబ్దుల్ హమీద్ తెలిపారు.

ఈ క్యాంప్ సందర్భంగా కేవలం 100 రూపాయలకే థైరాయిడ్ పరీక్ష, 899 రూపాయలకే ఫుల్ బాడీ ప్రొఫైల్ పరీక్షలు నిర్వహించారు. బుదవారం సాయంత్రం రిపోర్ట్స్ అందిస్తామని ఆయన తెలియచేసారు.ఈ క్యాంపు స్దానిక జమాఅతె అధ్యక్షులు ఫారుఖ్ అలీ పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐ వై ఏం కార్యదర్శి జాబిర్, సభ్యులు రెహ్మాన్,మున్నా, హుసేన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్ రావును పరామర్శించిన తోట



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 29:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జిఎస్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం హైదరాబాదులోని గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్లో జిఎస్ రావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు సమక్షంలో వైఎస్ఆర్సిపి తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, సినీ నిర్మాత నట్టం సుబ్బారావు పరామర్శించారు.

## అమరావతి పనులు విజయవంతం చేసే దిశగా కూటమి నేతలు



**దెందులూరు,పెన్ పవర్,ఏప్రిల్:29:**మే రెండవ తేదీన అమరావతిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా జరగనున్న అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా జిల్లాలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జీలకు దశా దిశా నిర్దేశం చేసిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్,జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, గృహ నిర్మాణ, సమాచార శాఖామంత్రి కొలుసు పార్ధసారథి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నియోజకవర్గాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## పినకడిమి గ్రామలో రు 45 లక్షల నిధులతో ఉపాధి హామీ పనులు ప్రారంభం




**పెదవేగి,పెన్ పవర్, ఏప్రిల్:29:**కూటమి ప్రభుత్వం రాకతో దెందులూరు నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి పనులు శర వేగంగా సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు,

పినకడిమి గ్రామంలో రూ.45 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు, సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో రహదారులన్నీ గుంతలు గా తయారయ్యాయని, ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు అని తెలిపారు,ప్రజలందరి ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టడంతో పాటు, నియోజకవర్గంలో భారీ స్థాయిలో నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో పాటు ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పలు రహదారుల నిర్మాణ పనులను, మరమ్మత్తు పనులను కూడా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు,

పినకడిమి గ్రామంలో చేపట్టిన రహదారి నిర్మాణ పనులు సుమారు నెల రోజుల్లో త్వరితగతిన పూర్తయ్యేలాగా కూడా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు,

ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పుస్తకాల పఠనంతోనే ఉన్నత స్థానం

- కలెక్టర్ షాన్ మోహన్




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 29 :** 1962 సంవత్సర సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కైట్ విద్యాసంస్థల గౌరవాధ్యక్షులు యం గోపాలకృష్ణ కర్మయోగి అనే పుస్తకాన్ని రచించి మంగళవారం జేఎన్టియుకెలో కర్మయోగి అనే పేరుతో పుస్తకం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్ మోహన్, కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, మేజర్ జనరల్ ప్రసాద్, ప్రొఫెసర్ మురళీకృష్ణ, కైట్ కాలేజ్ చైర్మన్ పోతుల విశ్వం, కైట్ డైరెక్టర్ ఐశ్వర్యలు ఈ పుస్తకావిష్కరణలో పాల్గొని పుస్తకాలు చదవడం వల్ల జీవితంలో ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మాజీ ఐఏఎస్ అధికారి ఎం గోపాలకృష్ణ నాయుడు కాకినాడ ప్రాంతంలో గోదావరి ఎరువులు కర్మాగారాన్ని నిర్మించడానికి ఆయన కీలకపాత్ర వహించారని వక్తలు కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు మురళీకృష్ణ తో ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు తెలిపారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సృజనా శక్తిని పెంపొందించుకోవడానికి పుస్తకాలు చదవడం వల్ల ఎంతో దోహదం చేస్తాయని ప్రతివారు జీవితంలో ఐఏఎస్, ఐపీఎస్ గ్రూప్ వివిధ శాఖలో పరీక్షలు రాయాలంటే ప్రతి పుస్తకం భవిష్యత్తును సూచిస్తుందని విద్యార్థులకు తెలిపారు, కైట్ విద్యా సంస్థల చైర్మన్ విశ్వం మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి గోపాలకృష్ణ తో చాలా దగ్గర పరిచయాలు ఉన్నాయని తన ఎదుగుదలకు ఆయన ఒక కారణమని అందుకే తమ కైట్ విద్యా సంస్థలకు ఆయన్ని గౌరవాధ్యక్షులుగా నియమించానని చెప్పారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను ఈ పుస్తకాన్ని తన జీవితంలో జరిగిన సంఘటనను మధురానుభూతిని పొందుపరిచారని ఈ పుస్తకం చదవడం వల్ల ఇప్పటి విద్యార్థులు తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవించాలి సమాజంలో అందరి వద్ద గౌరవం పొందాలంటే ఏ విధంగా ప్రవర్తించాలి అన్ని కలగలిపి ఉంటాయని ఎవరన్నా తనలాంటి వాళ్ళు పుస్తకం రచిస్తే తప్పక ప్రతి ఒక్కరూ చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం గోపాలకృష్ణ నాయుడు ఆయన సతీమణి సుజాతలను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కైట్ విద్యార్థులు, గోదావరి ఎరువుల కర్మాగారం విశ్రాంతి ఉద్యోగులు, వివిధ రాజకీయ నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్య కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28:** కాకినాడ సినిమా రోడ్డు స్టేట్ బ్యాంకు చెందిన మీసాల గౌతం అనే యువకుని హత్య చేసిన సంఘటనలో నలుగురు ముద్దాయిలను కాకినాడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ మంగళవారం తన కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మనీష్ దేవరాజ్ పాటిల్ మాట్లాడుతూ 28 ఏళ్ల మీసాల గౌతమ్ నెల రోజుల నుంచి తను ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద రేచర్ల పేటలో ఉంటూ అక్కడ నుంచి తన ఆటోలో రొయ్యల కంపెనీలో పని చేసే వారిని ప్రతిరోజు విధులకు తీసుకెళ్లి తీసుకువస్తుంటారన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో గౌతం తన ఆటో దగ్గరికి వెళ్తుండగా ప్రకాష్ కిల్లీ కొట్టు దగ్గరకు వెళ్లేసరికి అతని స్నేహితులైన యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లు గౌతమ్ను ఆపి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడిగితే గౌతం తన వద్ద డబ్బులు లేవని చెప్పారన్నారు. దీంతో వారు గౌతమ్తో గొడవపడి అతనిని చంపాలనే ఉద్దేశంతో ఆ నలుగురు పక్కనే ఉన్న కాంక్రీట్ సిమెంట్ రాళ్లతో లం. కొడకా అని గౌతమ్ తల పైన ముఖం పైన బలంగా కొట్టగా గౌతమ్ రక్తపు గాయాలతో అక్కడే పడిపోయారని చెప్పారు. గౌతం ప్రేమించిన అమ్మాయి, ఆమె తల్లి వచ్చి వెంటనే చికిత్స నిమిత్తం ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా గౌతం చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం సమయంలో చనిపోయారన్నారు. ఈ విషయంపై మృతుడు చెల్లెలు దేవు గాయత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలించగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాకినాడ సామర్ల కోట రోడ్డులో గల కోటిపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర్లో వీరు ఉన్నారని సమాచారం వచ్చిందన్నారు. దాంతో యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లను అరెస్టు చేసామని చెప్పారు. వీరు అంతా స్నేహితులని కేవలం మద్యం డబ్బుల కోసమే గౌతమ్ను చంపారని కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ ఎం అప్పలనాయుడు, ఎస్సై వి కిషోర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఉగ్రవాదాన్ని తరిమికొడదాం

- సిటీ బిజెపి సమన్వయకర్త గట్టి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 29:**కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉగ్రవాదాన్ని తరిమికొడదాం అని సిటీ బిజెపి సమన్వయకర్త ఇంజనీర్ గట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక రామకృష్ణారావు పేట,32వ డివిజన్ మునగాలవారి వీధి లో గాంధీ విగ్రహం వద్ద నీలాపు సత్యనారాయణ రెడ్డి, నంబట్ల యల్లాజీ,కొయ్య రమణరెడ్డి, టైలర్ తేజ రమణ ఏర్పాటు చేసిన సంఘీభావ సభకు విచ్చేసిన కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 22వ తారీఖున జమ్ము-కాశ్మీర్ పహల్ గాం లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, చనిపోయిన వారిని గుర్తుచేసుకుంటూ సంఘీభావంగా సభలో 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ,ముస్లిమ్స్ ఇతర మతస్తులు అందరు భారతీయులమే అని భావించి - కుల,మతాలకు అతీతంగా సభకు హాజరై సంఘీభావాన్ని తెలిపిన ప్రజల స్పందన పట్ల గట్టి సత్యనారాయణ తన హర్షాన్ని వ్యక్తపరిచారు. బిజెపి ఉగ్రవాదానికి వ్యతిరేకం గానీ భారతీయ ముస్లింలకు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కూటమి పార్టీలైన తెలుగుదేశం,జనసేన ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ సంఘీభావం ప్రకటించడం హర్షణీయమని అన్నారు. భారతదేశం మన అందరిదీ అని ఇక్కడ పుట్టిన ముస్లిమ్స్ కూడా భారతీయులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాపు సత్యనారాయణ రెడ్డి, బిజెపి కాకినాడ కొ-కన్వీనర్ గంగాధర్, రాజకుమార్, షాజహాన్, చిట్టిబాబు,నూకరాజు, బుజ్జి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 29 :**స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరం లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ నృత్య దినోత్సవం సంధర్భంగా వాగ్దేవి నృత్య కళాశాల స్థాపకురాలు
ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి తేజేశ్వరరావు ని డా అడ్డాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న జీన్-జార్జెస్ నోవెర్రే జన్మదినం సంధర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం జరుపుకుంటామని, ఆయన ఆధునిక బ్యాలెట్ యొక్క "పితామహుడు" అని, ప్రపంచవ్యాప్తంగా ఈ తేదీన జరిగే కార్యక్రమాలు ఉత్సవాల ద్వారా నృత్య విద్యను ప్రోత్సహించడానికి ఈ రోజు కృషి చేస్తుందని అన్నారు.
చాలా రకాల నృత్యాలను ఏరోబిక్ వ్యాయామాలుగా పరిగణించవచ్చని అవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని,బరువు నియంత్రణలో సహాయపడతాయని,ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వంతో అనుబంధించబడిన ఇతర ప్రయోజనాలను తీసుకురాగలవని తెలిపారు. నృత్య సాధన లో మొత్తం శరీర కదలికలు ఉండటం వలన, శ్వాసక్రియ, రక్త ప్రసరణ మొదలైన శరీరంలోని వివిధ వ్యవస్థల మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు.
తల్లిదండ్రులు వారి పిల్లలను బాల్య దశ నుంచే శాస్త్రీయ నృత్యం లో శిక్షణ ఇప్పించినట్లయితే వారికి మంచి ఆరోగ్యం మరియు ఏకాగ్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా శ్రీవల్లి, డా యేరూష, భవాని ,తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.,

## ఏజెన్సీ ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలి



**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు 100శాతం రిజర్వేషన్ కల్పించే జీవోకు చట్టబద్ధత కల్పించి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని చెప్పిన వాగ్దానంను అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ డిమాండ్ చేశారు. అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగులు ఐక్యంగా మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులకు మినహాయింపు ఇచ్చి స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని చేస్తున్న పోరాటానికి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు, ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి రావడం లక్ష్యం గా ఆదివాసి నిరుద్యోగులకు ఆశలు కల్పించే ప్రకటన చేసి ఏజెన్సీవ్యాప్తంగా ఓట్లు రాబట్టుకొని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తను చేసిన వాగ్దానం విస్మరించడం తగదని అన్నారు, 1/70 షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు సంపూర్ణ అభివృద్ధికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించబడ్డాయని, నేడు హక్కులను కాల రాయడం తగదని తక్షణమే ఏజెన్సీ టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ నుంచి మినహాయింపు ఇచ్చి ఏజెన్సీ నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ ప్రకటన ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఇచ్చిన పిలుపులో ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఏప్రిల్ 30న జరిగే ఐటీడీఏ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మే నెల 2న జరిగే ఏజెన్సీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో గిరిజన నిరుద్యోగ యువత, గిరిజన ప్రజానీకం పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో పొడియం లక్ష్మణ్, కూర సత్యనారాయణ, కారం సుబ్బారావు, పూసం రాంబాబు, మడకం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతంలో మరిన్ని పోషకాలు.

అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో శ్రీకర్.



**ఆలమూరు,పెన్ పవర్,ఏప్రిల్ 29:**అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే అనుబంధ పోషకాహారం మెనూలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించారు. మరిన్ని పోషకాలతో అందించేందుకు కసరత్తు ప్రారంభించారు. ముందుగా బాలామృతంలో మార్పులు చేస్తున్నారు. బాలామృతంలో పలు రకాల పోషకాలు జోడించి జూనియర్ బాలమృతాన్ని ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. మార్పులు చేసిన జూనియర్ బాలామృతాన్ని పైలట్ ప్రాజెక్టుగా పరిగణిస్తూ అంగన్వాడి కేంద్రాల్లోకి అమల్లోకి తెచ్చారు. దీనిలో భాగంగా ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో మంగళవారం కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. గ్రామంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంపిక చేసిన 184వ కోడ్ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అక్షయపాత్రలో భాగంగా పలు పోషకాలతో కూడిన జూనియర్ బాలామృతాన్ని చంటి బిడ్డ తల్లులకు పరిచయం చేస్తూ అందజేశారు. దీనిలో మార్పులు, చేర్పులపై నెలరోజులపాటు చిన్నారులు,తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి జిల్లా వ్యాప్తంగా అమలుపై ముందుకు వెళ్ళనున్నామన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో చంటి బిడ్డ తల్లులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రత్యేక వసతులు, ఆట వస్తువులు, విద్యా బోధన, ఆహారభద్రతలు వంటి వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే చిన్నారులను మెచ్చుకుంటూ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గజలక్ష్మి, సూపర్వైజర్ నాగలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, చంటి బిడ్డ తల్లులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:**పది పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో అలాగే అన్ని పాఠశాలలలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సాలువాలతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ, ఎంఈఓ 2 పివీ సుబ్బరాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిజిహెచ్ సమగ్ర అభివృద్ధికి సమిష్టి కృషి సత్వర సేవలే లక్ష్యం గా కార్యాచరణ

సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 29 :**కాకినాడ ప్రభుత్వ సర్వ జన సామాన్య ఆసుపత్రి సమగ్ర అభివృద్ధికి దోహదం పడేవిధంగా వైద్యులు, సిబ్బంది సమైక్య సహకారం తో ముందుకు సాగుతున్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఎం. పి. ఆర్ విఠల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ట్రామా కేర్, అత్యవసర విభాగం లోని ఎమ్మెల్సీ, నాన్ ఎమ్మెల్సీ, ఐ. సి యు, అల్ట్రా సౌండ్, ఎం.ఆర్.ఐ విభాగాలను తనిఖీ చేసారు. ఈ పరిశీలనలో పలు అంశాలకు సంబందించి సిబ్బందికి సూచనలు చేసారు. నేరుగా రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలు పైన, వైద్యులు, సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతీ రోగి గానీ రోగి సహాయకులు గానీ తొందరపాటుకు ఆస్కారం ఇవ్వకుండా ఓర్పు సహనం కల్గి ఆసుపత్రి సిబ్బంది, వైద్యులతో స్నేహ పూరిత వాతావరణంతో వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర విభాగంలో చేరిన రోగికి అన్ని రకాల వైద్య, రక్త పరీక్షలు పూర్తి గాకుండా వార్డుల్లోకి జాయిన్ చేసెందుకు అవకాశం లేని కారణంగా ఈ వార్డులో రద్దీ నెలకొంటుందని తెలిపారు. నిత్యంరద్దీ కలిగిన విభాగాలకు రద్దీ లేని విభాగాల నుండి సిబ్బందిని తరలించి రోగులకు సత్వర సేవలు అందించెందుకు ప్రణాళికలు రూపోందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని విభాగల ఆధిపతులు, ఆసుపత్రి పరిపాలన ఉద్యోగులతో కలిపి సమీక్ష సమావేశం నిర్వహించి పెద్దాసుపత్రి పై నమ్మకంతో వచ్చే రోగులకు ఏ విధంగా సంతృప్తికర వైద్య సేవలు అందించగలమో అనే అంశం పై సలహాలు సూచనలు స్వకరించి మెజారిటీ అభిప్రాయాలను ఆచరణలోకి తీసుకువచ్చి రోగుల విశ్వసనీయతకు అనుగుణంగా వేగవంతమైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో రోగులకు ఆసుపత్రిలో వైద్య సేవలు సకాలంలో

# మత్స్యకార జీవితాలలో వెలుగులు నింపిన చంద్రబాబు





### మత్స్యకార పరిహారం పెంపు పట్ల బోట్ ల ర్యాలీతో ధన్యవాదాలు తెలిపిన కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 29 :**ప్రతీ ఏటా వేట విరామ సమయంలో మత్స్యకారులకు అందించే వేట నిషేధ పరిహారాన్ని 10 వేల నుంచి 20 వేలకు పెంపు పట్ల కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరానికి చెందిన బోటు యజమానులు,మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉప్పు టేరులో బోటులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.స్థానిక ఏటిమొగ రోడ్డులో ఉన్న బోటు యజమానుల కార్యాలయం వద్ద నుంచి జగన్నాధపురం వంతెన వరకు ఉప్పుటేరు గుండా బోట్లతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు ప్రకటించారు. అనంతరం వనమాడి కొండబాబుపై బోటు యజమానులు,లబ్ధిదారులు, పూల వర్షం కురిపించారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రతి ఒక్కరికి 20 వేల రూపాయలు చొప్పున వారి ఖాతాలలో వేసి వారి జీవితాలలో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 217 జీవోను అడ్డగోలుగా తెచ్చి వారి జీవితాలను అంధకారంగా మార్చిందని దానిని రద్దు చేసి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో మత్సకారులకు గత ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయలు మాత్రమే ఖాతాలలో జమ చెయ్యగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 వేల రూపాయలు చొప్పున మత్స్యకార సోదరుల ఖాతాలలో జమ చెయ్యడం జరిగిందని, గత ప్రభుత్వం లబ్ధిదారులు ఇతర లబ్ధిని పొందుతూన్నారనే వంకతో వారికి మత్స్యకార భరోసాను అందకుండా, పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో మోసం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతీ మత్స్యకార సోదరులకి లబ్ధిని అందజేసిందని, ఒక్క కాకినాడ నగరంలోనే 390 బోట్లు ఉన్నాయని వారిలో నాలుగు వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ప్రతీ ఒక్కరికి మత్స్యకార భరోసాను అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నేడు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోటు యజమానుల సంఘం అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మల్లాడి రాజు, బలసాడి రంగారావు, నాటి బాబులు, తుమ్మల రమేష్, పినపోతు రాము, పినపోతు జీవ రత్నం, మూగు రాజు, పాలెపు ధర్మారావు, ఏరిపిల్లి రాము, వోలెటి పాండు రంగడు, చోడిపిల్లి సతీష్, సంగాని బుజ్జి, చింతా పేర్రాజు, పట్టా ధనలక్ష్మి, మాదే అంద్రియ్యా, ఆరదాడి శివ, అంగాడి దుర్గారావు, చెక్కా లక్ష్మణ్, లంకే నూకరాజు, కొంపెల్ల రాంబాబు, జంతాడు బుజ్జి, ఆనంద్, మేరుగు రాజన్న, టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, రామలింగ రాజు, ఒమ్మి బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీని బలోపేతం చేయాలి.




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:**సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దేగా ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరులో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వి శ్యామ్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల శాఖ మహాసభ సమతా కార్యాలయం నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా దేగా ప్రభాకర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని,కొత్త సభ్యులను చేర్చుకోవాలని, ప్రజా సంఘాలను నిర్మించాలంటూ దేశ రాజకీయ పరిస్థితులు వివరించారు. జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ మండలంలో పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బలమైన పార్టీగా నిర్మించాలని అన్నారు. శ్యామ్ మాట్లాడుతూ మండల పార్టీ చరిత్రను వివరించారు. కొత్తపేట నియోజకవర్గ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంఘాల నిర్మాణం పూర్తి చేయాలని,ఈ ఏడాది 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సీపీఐ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అనంతరం 11 మందితో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేశారు. వారిలో మండల కార్యదర్శిగా జె.ఏసురాజు, సహాయ కార్యదర్శిగా జి.ఆనంద్ ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు, దాసు,పద్మ,వరలక్ష్మి ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, వెంకట్,సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.ద

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:**ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలననే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక కూటమి నేతల ఆధ్వర్యంలో శనివారం ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో 28.10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే మోదుకూరు గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నుండి ఎన్టీఆర్ కాలనీ వరకు సీసీ రోడ్డును,డ్రైనేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ హామీలలో భాగంగా ఇంటింటికి తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, నాణ్యమైన రోడ్లను, డ్రైనేజీలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ లో మెళుకువలు గ్రహించండి

-రిసోర్స్ పర్సన్ పూడి రవికుమార్




**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 29 :** దెందులూరు నియోజకవర్గంలోని మండల కేంద్రం లోని పెదపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ పూడి రవికుమార్ ఆంగ్ల భాషలో మెలుకువలు నేర్పించారు. తదుపరి విద్యార్థులచే కథలు చదివించడం, కథలు చెప్పించడం వంటి కార్యక్రమాలు విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు,ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగినది. కార్యక్రమాల అనంతరం పాల్గొనిన విద్యార్థినీ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

# వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 29 :** పెద్దాపురం పట్టణంలో జరుగుతున్న డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తున్నా అధికారులు పట్టించుకోరా అంటూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, విడదాసరి రాజా మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యతా లోపంతో నిర్మిస్తున్నా ఇంజనీరింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారా అని నిలదీశారు. కాంట్రాక్టర్లుకు బిల్లులు మంజూరు చేయడంలో ఉన్న శ్రద్ధ నిర్మాణాలు నాణ్యతపరంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీనియర్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలు నిర్వహింంచాలని కౌన్సిల్ తీర్మానం చేస్తే మున్సిపల్ సెంటర్లో చలివేంద్రం నిర్వహణ అంతంత మాత్రంగానే ఉందన్నారు. పట్టణంలో ప్రధాన రహదారిలో సెంటర్ లైటింగ్, మొక్కల పెంపకంపై చర్యలు తీసుకోవాలని, సచివాలయ సిబ్బందిని వినియోగించుకుని ఆదాయ వనరులపై దృష్టి సారించాలన్నారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీ గోడలకు వేస్తున్న కలర్స్ మున్సిపాల్టీ నిధులని తెలిసేలా మున్సిపాలిటీ పేరు రాయించాలన్నారు. కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కరరావు మాట్లాడుతూ అజెండా పూర్తిగా కాంట్రాక్టర్లు, వర్కులు తప్ప వారి ఆచరణలో కనబడడం లేదన్నారు. ఉన్న పనులు, చేపట్టిన పనులు పూర్తి చెయ్యాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లుపై ఉందన్నారు. స్థానిక శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. సెంట్రల్ లైటింగ్ తో పాటు వీధి లైట్ల నిర్వహణపైన దృష్టి సారించాలని కోరారు. కౌన్సిలర్లు రాజశేఖర్, యర్రా శ్రీను మాట్లాడుతూ పట్టణంలో పందులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ నేపథ్యంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కౌన్సిలర్ కనకదుర్గ మాట్లాడుతూ రాజీవ్ కాలనీలో డ్రెయిన్ నిర్మాణం సరిగ్గా చేపట్టక మురుగు నీరు రోడ్డుపై పారుతుందన్నారు. ఎన్టీఆర్ కాలనీకి రెండు పూటల మంచినీటి సరఫరా చెయ్యాల్సి ఉండగా ఒక్కపూట మంచినీటి కుళాయిలు విడుదల చెయ్యడంతో ప్రజలు మంచినీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, సత్వరమే మంచినీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు, ఆనంతరం పలు సమస్యలపై వాడీవేడిగా చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, డిఈఈ డి.ఎస్.ప్రకాశరరావు, మేనేజర్ యు. జ్యోతిరాణీ, శానిటరీ ఇనస్పెక్టర్ బి. ఆదినారాయణ, కౌన్సిలర్లు ఆరెళ్ళ వీర్రాఘవులు, పప్పల దుర్గారావు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామెర్ల వైద్య నిలయం 100 సంవత్సరాల వేడుకలు.

మానవసేవే - మాధవసేవ

**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 29:** రామచంద్రపురం మండలం వెల్ల గ్రామం లో వైకాపా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అధ్యక్షతన గుండుబోగుల సూర్యరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ గుండుబోగుల సూర్య రావు కామెర్ల వైద్య నిలయం ( వెల్ల మందు) శతాబ్ది ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షత వహించిన తోట త్రిమూర్తులు మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెల్ల మందుకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని శతాబ్ది కాలంగా సేవే పరమావధిగా ఇంగ్లీష్ ముందు లేని సమయంలో దేశ నలుమూలలకు కామెర్ల మందును పంపిణి చేసిన ఘనత సూర్య రావుకి చెందుతుందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ను సూర్య రావు కి పద్మ అవార్డు కు ప్రతిపాదించవల్సిందిగా కోరారు. కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా 25 పైసలకు కామెర్ల మందు పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి ప్రస్తుతం కేవలం పది రూపాయలకు ప్రమాదకరమైన కామెర్ల వ్యాధికి మందును పంపిణీ చేస్తున్న సూర్యారావు కుటుంబ సభ్యులను అభినందించారు సభాధ్యక్షులు తోట త్రిమూర్తులు చెప్పిన పద్మా అవార్డుకు సూర్యారావు అర్హుడని సూర్యారావు సేవలకు సంబంధించిన రిపోర్టును కేంద్రానికి అందజేస్తానని తెలిపారు. అనంతరం ఎన్జీవో ట్రస్టు ను లాంచ్ చేశారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వెల్ల గ్రామం జమాందారి గ్రామంగా ఉండేదని సూర్య రావు సేవలకు వెల్ల గ్రామం వెల్ల కామెర్ల మందుకు దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, ఆర్టీసీ వారు రోగుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసు నిర్వహిస్తుందంటేనే వెల్ల మందుకు గల ప్రత్యేకత ఏమిటనేది తెలుస్తుందని. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. అనంతరం సూర్యారావు కామెర్ల వైద్య చరిత్రను డిజిటల్ లాంచ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజి మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజి మంత్రి ఎమ్మెల్యే చింతకాయల చిన రాజప్ప, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు చిక్కాల దోరబాబు, బిజెపి ఇంచార్జ్ దూడలు శంకర్ నారాయణ, యువ నాయకులు తోట ప్రధ్వి రాజ్, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు,మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీ దేవి, ఎమ్.పి.పి అంబటి భవాని, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మానవ తప్పిదాల వలనే రోడ్డు ప్రమాదాలు



**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 29:** మానవతప్పిదాల వలనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ అన్నారు. మంగళవారం గ్రామంలోని కాకినాడ, కోటిపల్లి రహదారి పైన ,కాజులూరు జంక్షన్ వద్ద ఎస్సై మోహన్ కుమార్ స్టేషన్ సిబ్బంది నాకాబంది నిర్వహించి వాహనాలు తనిఖీ చేశారు.నెంబరు ప్లేట్లు సక్రమంగా లేనివారికి, రికార్డులు సరిగాలేనివారిపైనా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదుచేసారు.ఈ సందర్భంగా ఆయన ప్రయానీకులతో మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో వాహనాలను నడిపేవారికే కాకుండా, రోడ్డుపై వెళ్ళేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.ప్రయానికులు రోడ్డుపై వెళ్ళే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన అవగాహన కల్పించారు.నిబంధనలు పాటించని వాహనాలు చోదకులకు ఎస్సై సినీ స్టైల్లో కౌన్సింగ్ ఇవ్వడం విశేషం.

## కుంగ్ ఫ్యూ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 29:**ఇటీవల రాజనగరం మండలం పాత తుంగపాడులో సౌలేన్ కుంగ్ ఫ్యూ హాంకాంగ్ బ్రూస్లీ మార్షల్ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వర్షించిన కుంగ్ ఫ్యూ కరాటే పోటీల్లో మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన వారియర్ మంక్స్ కుంగ్ ఫ్యూ విద్యార్థులు కటౌస్, స్పారింగ్ విభాగాల్లో పథకాలు సాధించినట్లు మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం జూనియర్ వైట్ బెల్ట్ విభాగంలో కర్రీ నందిని గోల్డ్ మెడల్,బి క్రిసిత సిల్వర్ మెడల్, వి కిరణ్ సాయి గోల్డ్ మెడల్, వి.ఉమా సిల్వర్ మెడల్ అలాగే సీనియర్ ఎల్లో బెల్ట్ విభాగంలో ఎస్ సాయి లక్కి గోల్డ్ మెడల్, ఆరెంజ్ విభాగంలో కే.జై దుర్గా సాయి చరణ్ గోల్డ్ మెడల్,టీ జైపాల్ గోల్డ్ మెడల్,కె రితీష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందన విద్యార్థులను కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, పలువురు మండల నాయకులు, పలు శాఖల అధికారులు సాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కోచ్లు పాల్గొని అభినందించారు.

# గురు, శిష్యుల ఎదురు చూపులు

**గుంటూరు, ఏప్రిల్ 29, పెన్ పవర్:** టీడీపీలో సీనియర్ నేతలకు చోటు దక్కే అవకాశం లేదు. ఇకపై అందరూ యువకులే ముందుండి పాలిటిక్స్ ను నడపాలని సైకిల్ పార్టీ అధినాయకత్వం భావిస్తుంది. అందుకే చాలా మంది సీనియర్లు టీడీపీలో పదవులు రాక కేవలం పార్టీ పదవులకే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాంటిది పార్టీలు మారి వచ్చిన వాళ్లని అసలు ఎందుకు నమ్ముతారు? ఎందుకు చేరదీస్తారు? వాళ్లేమీ స్వతహాగా ఓటు బ్యాంకు ఉన్న నేతలు కాదు. అలాగే స్వయంప్రకాశిత నేతలు కూడా కాదు. అలాంటి వారిని ఎందుకు కేర్ చేస్తారు. అలాంటిది వయసుడిగిపోయి, పార్టీలు మారి.. మారి వచ్చిన వాళ్లను టీడీపీ నాయకత్వం ఎందుకు దగ్గరకు తీసుకుంటుంది.సీనియర్ నేతకు కష్టాలే... ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ రాజకీయ పరిస్థితి కూడా ఇలాగే తయారైంది. ఉన్న సీనియర్ నేతలకే చోటు చిక్కడం లేదు. పట్టు లేదు. ఇప్పుడు పార్టీలు మారి వచ్చిన డొక్కా మాణిక్యవరప్రసాద్ ను అసలు టీడీపీ అధినాయకత్వం ఎందుకు కేర్ చేస్తుంది? అవును.. అసలు ఆయన ఏ నియోజకవర్గంలోనూ ప్రభావం చేయగల నేత కాదు అని అందరికీ తెలుసు. ఏదో గాలి వాటున, సామాజికవర్గం కోణంలో పదవులు పొందారే తప్ప ఆయనకు పట్టున్న ప్రాంతం కూడా ఏదీ లేదు. ఆ విషయం తెలిసిన టీడీపీ నాయకత్వం ఇప్పుడు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ను దూరం పెట్టినట్లు తెలిసింది. ఆయన ఎంత గింజుకున్నా పదవి దక్కే అవకాశం లేదంటునవారు. గుంటూరు జిల్లాలో ఒకప్పుడు రాయపాటి సాంబశివరావు హవా నడిచేది. రాయపాటి సాంబశివరావు శిష్యుడిగా డొక్కా మాణిక్యవరప్రసాద్ రాజకీయంగా ఎదిగారు. కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. 20024, 2009 లో వరసగా తాడికొండ నియోజకవర్గం నుంచి వరసగా గెలిచారు. అది కూడా నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాలోనే డొక్కా మాణిక్యవరప్రసాద్ గెలిచారన్నది అక్షర




సత్యం. అదే సమయంలో 2009లో మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. రాష్ట్ర విభజన ఆయన కొంపముంచిందనే చెప్పాలి. పోటీ చేయడానికి నియోజకవర్గమే దొరకలేదు. కాంగ్రెస్ లో కొంత కాలం ఉండి తర్వాత టీడీపీలో చేరారు. 2019లో టీడీపీ పత్తిపాడు టిక్కెట్ దక్కించుకున్నా నాటి జగన్ హవాలో ఓటమిని మూటగట్టుకున్నారు. వైసీపీ అధికారంలోకి రావడంతో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు. ఎప్పుడైనా జరగొచ్చుట ఎటు అధికారం ఉంటే అటు... అంతటితో ఊరుకున్నారా? అంటే లేదు. 2024లో మళ్లీ అధికారం టీడీపీకి రావడంతో వైసీపీలో ఎమ్మెల్సీగా ఉన్న డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. దీంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ చిన్న పిల్లాడికి కూడా అర్థమయింది. ఎటు అధికారం ఉంటే అటు అడుగులు వేసే డొక్కా మాణిక్యవరప్రసాద్ ను

ఇప్పుడు ఎటు కాకుండా పోయారు. టీడీపీలో చేరినా ఆయనకు ప్రయారిటీ లేదు. పైగా ఉన్న సీనియర్ నేతలను పక్కన పెడుతున్న టీడీపీ నాయకత్వం ఇంతోటి నేతకు ఎందుకు ప్రయారిటీ ఇస్తుంది? అందుకే డొక్కా మాణిక్య వరప్రసాద్ రెండు ఎన్నికల్లో విజయంతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఆయన రాజకీయంగా రాయపాటి తో పిచ్చాపాటి మాట్లాడుకోవడం మినహా ప్రస్తుతమున్న పరిస్థితుల్లో చేయగలిగిందేమీ లేదు. భవిష్యత్ కూడా కనుచూపు మేరల్లో కనిపించడం లేదు.

# ఇప్పుడు సజ్జలే టార్గెట్టా...



**విజయవాడ, ఏప్రిల్ 29, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అరెస్ట్ లు జరుగుతున్నాయి. ఐపీఎస్ లతో పాటు రాజకీయ నేతలు కూడా ఇప్పటికే జైలుకు వెళుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బందులు పెట్టిన వారిపై పాత కేసులు తోడి మరీ లోపలికి పంపుతున్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్ తో పాటు తాజాగా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు ఇలా ఒక్కొక్కరు కీలక నేతలు జైలుకు వెళ్లి వస్తున్నారు. వీరిలో కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు రాగా, మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్నారు. అయినా సరే.. గతంలో కీలకంగా మారిన వారందరిపైనా వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పుడు అందరి వేళ్లూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపుతున్నాయి.. సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆయనకు అప్పటి విపక్షాలు సకల శాఖ మంత్రిగా కూడా పేరు పెట్టారు. ప్రధానంగా హోం శాఖను ఆయన చెప్పుచేతల్లో ఉంచుకుని మరీ నాడు టీడీపీ నేతలను, కార్యకర్తలపై కేసులు పెట్టడమే కాకుండా, సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యాభై మూడు రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉండటానికి కూడా సజ్జల డైరెక్షన్ అని టీడీపీ నేతలు బలంగా నమ్ముతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ ను బయటకు తీసుకు వచ్చి నాడు సీఐడీ, ఇతర పోలీసు అధికారులతో మాట్లాడి చంద్రబాబు అరెస్ట్ వెనక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని టీడీపీ అగ్రనేతలే భావిస్తున్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లే నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ పెద్దలకు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఏమీ చేయలేకపోతున్నామన్న బాధ కనిపిస్తుంది. అయితే చట్టప్రకారంగా, అన్ని ఆధారాలను సేకరించిన తర్వాతనే ముందుకు వెళితేనే న్యాయస్థానాల్లో కూడా సజ్జలకు వెసులుబాటు లభించదన్న అంచనాలతో అధికారులు చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి పార్టీలకు కొరకరాని కొయ్యగా మారిన తరుణంలో ఆయన అరెస్ట్ ఎప్పుడు అన్నది ప్రతి రోజూ సోషల్ మీడియాలో టాపిక్ గానే మారింది. కొసరు నేతలకు కోరి పదవులు ఇస్తారా ఏంది? బలమైన చట్టం ఉన్న... అదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నమోదవుతాయన్న కేసుల విషయంలో ముందస్తు బెయిల్ ను న్యాయస్థానం నుంచి తెచ్చుకుని కొంత ఊరట చెందుతున్నారు. అయితే తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు బిగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అటవీ భూముల ఆక్రమణలో సజ్జల కుటుంబం ప్రమేయం ఉందని అధికారులు దాదాపు నిర్ధారణకు వచ్చారు. అటవీ శాఖ చట్టాలు చాలా బలంగా ఉంటాయి. అందుకే సజ్జల రామకృష్ణారెడ్డిని ఈ కేసులో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు రిజర్వు ఫారెస్ట్ లో అడవిని నరికి అడ్డంగా సజ్జల ఫ్యామిలీ దున్నేసిందన్న ఆరోపణలున్నాయి. అరవై ఎకరాల ఫారెస్ట్ భూమి ఆక్రమించారంటూ అటవీ, రెవెన్యూ శాఖల నివేదిక కూడా ఇవ్వడంతో ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎప్పుడైనా అరెస్ట్ చేసే అవకాశముందన్న వార్తలు వస్తున్నాయి. యాభై ఎకరాలు ఆక్రమణకు గురైందని అటవీశాఖ చెప్పడంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు లోతుగా సర్వే చేసి పూర్తి స్థాయిలో కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

# పవన్ ట్యూన్ అయిపోయారే..

**విజయవాడ, ఏప్రిల్ 29, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం కానీ అసలు విషయం బోధపడలేదు. అంతకు ముందు పాలనతో పాటు సంక్షేమ పథకాలపైనే మాత్రం కాకుండా శాంతి భద్రతలు వంటి అంశాలపై కూడా ఊగిపోతూ ప్రసంగాలు చేసిన జనసేనానికి అధికారంలో ఉంటే తప్ప అర్థం కావడం లేదు. పరిమితులు, చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలతో పాటు తాను సులువుగా చేయాలని భావించిన సమస్యలను పరిష్కరించడం అంత తేలిక కాదని గుర్తించారు. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో అంటే దాదాపు పదినెలల నుంచి మౌనంగానే ఎక్కువగా ఉంటున్నారు. ఈ పరిస్థితి పవన్ కల్యాణ్ పై పెట్టుకున్న ఆశలు, ఎన్నికలకు ముందు ఉన్న ఇమేజ్ చాలా వరకూ తగ్గినట్లయింది సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే ఖజానాలో డబ్బులు కావు. డబ్బులు ఊరికే రావని అర్థమయింది. అలాగే అప్పులు కూడా అంత తేలిగ్గా పుట్టవని కూడా తెలిసింది. అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పినా తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం అంత సులువు కాదని అర్థం కావడం వల్లనే పవన్ కల్యాణ్ ఎక్కువగా మౌనాన్ని ఆశ్రయించారంటున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని పెట్టి పదేళ్లు దాటి పోయినా ఆయనకు మొన్నటి వరకూ ఒక క్లీన్ ఇమేజ్ ఉండేది. పవన్ కల్యాణ్ అధికారంలోకి వస్తే ఏదో చేస్తారన్న నమ్మకం ఇటు



కాపు సామాజికవర్గంలోనూ, అటు పార్టీ క్యాడర్ లోనూ బలంగా ఉండేది. ఇచ్చిన మాట ఖచ్చితంగా అమలు చేస్తారని, పవన్ మాట తప్పరని భావించేవారు కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలను చేపట్టిన తర్వాత కూడా ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారన్న బాధ ఎక్కువగా ఉంది. అదే సమయంలో టీడీపీ నుంచి పదవులను రాబట్టుకోవడంలోనూ కొంత వెనకబడి ఉన్నారని జనసేన నేతలు అంటున్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీదే పై చేయి అయినప్పటికీ పట్టుబట్టి సాధించుకునే తత్వాన్ని పవన్ కల్యాణ్ కోల్పోయినట్లు కనిపిస్తుందని సొంత పార్టీ నేతలే అంటున్నారు. అందుకే పది నెలలు దాటుతున్నా ఇప్పటి వరకూ ముఖ్య నేతలకు నామినేటెడ్ పదవులు కానీ, మరో కీలకమైన పదవులు కానీ లభించడం లేదని వాపోతున్నారు. ఇలాగే కొనసాగితే తాము నమ్ముకుని పార్టీలో ఉన్నందుకు పవన్ కల్యాణ్ ఇలా రాజీపడి తమను ఇబ్బంది పెడితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడైనా జరగొచ్చుట అధికారంలోకి వచ్చిన తర్వాతే... అయితే పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మొత్తం అర్థమయిందని, ఆయన అంతా తెలుసుకున్న తర్వాత మాత్రమే అనుభం కలిగిన నేత చంద్రబాబు డైరెక్షన్ లోనే వెళ్లడం మంచిదని ఆయన భావిస్తున్నారని జనసేన ముఖ్యనేతలు కొందరు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించగలిగేది చంద్రబాబు మాత్రమేనని గట్టిగా నమ్మిన పవన్ కల్యాణ్ అందుకు అనుగుణంగా ట్యూన్ అయిపోయారని, మనం ఇబ్బంది పెట్టినా ప్రయోజనం లేదని గ్రహించిన తర్వాతనే మౌనంగా ఉంటున్నారని చెబుతున్నారు. అయితే బయట ఉన్న వారికి మాత్రం పవన్ కల్యాణ్ పూర్తిగా ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత కానీ అసలు విషయం అర్థం కాలేదన్నది మాత్రం వాస్తవం.

# కౌన్సిలర్ నుంచి పెద్దల సభ వరకు...

**ఏలూరు, ఏప్రిల్ 29, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఖాళీగా ఉన్న ఒక్క రాజ్యసభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. ప్రస్తుతం ఆయన ఏపీ బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ గా ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే అనూహ్యంగా ఆ స్థానం సోము వీర్రాజు దక్కించుకున్నారు. ఇప్పుడు అదే ప్రాంతానికి చెందిన నేతకు రాజ్యసభ సీటు కేటాయించారు.వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. మరో నాలుగేళ్ల వరకూ పదవి కాలం ఉన్న స్థానం కావడంతో ఎవరికి లభిస్తుందో అన్న చర్చ ప్రారంభమయింది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పిస్తారని అనుకున్నారు. అయితే రాను రాను ఆయన పేరు వెనుకబడిపోయింది. తమిళనాడు రాజకీయ పరిణామాల రీత్యా.. అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు పంపి.. కేంద్ర మంత్రిని చేస్తారని అనుకున్నారు . అలాగే స్మృతి ఇరానీ పేరు కూడా పరిశీలనకు వచ్చింది. కానీ .. చివరికి స్థానిక నేత అయిన పాకా వెంకట సత్యనారాయణకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. వర్గాలకు పార్టీ అవకాశం కల్పించిందని ఆ పార్టీ నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదవులన్నీ ఒకే ప్రాంతానికి కేటాయిస్తూ ఉండటంతో బీజేపీలోని ఇతర ప్రాంత నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే బీజేపీ కోటా నుంచి భర్తీ అని తేలటంతో వారు ఆశలు వదులుకున్నారు. ఈ స్థానం నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఇటీవల అమిత్ షా కు సీఎం చంద్రబాబు సిఫార్సు చేసినట్లుగా తెలిసింది. ఇక, రేసులో అన్నామలై, స్మృతి ఇరానీ పేర్లూ వినిపించాయి. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రచారం జరిగినా.. అనూహ్యంగా పాక వెంకట సత్యనారాయణ పేరు కూటమి అభ్యర్థిగా ఖరారైంది.కేంద్రమంత్రి కూడా గోదావరి జిల్లాలకు చెందిన వారే. కూటమిలో భాగంగా వచ్చిన ఎమ్మెల్సీ, రాజ్యసభ కూడా అదే ప్రాంతానికి ఇచ్చారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు కూడా సాంకేతికంగా అదే ప్రాంతానికి చెందినట్లు .రాయలసీమ నేతల్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి ఆ ప్రాంతానికి ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురందేశ్వరి ఉన్నారు. ఆమె స్థానంలో ఇతరుల్ని నియమిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

# కారులో వచ్చి మరీ దొంగతనాలు

**కాకినాడ, ఏప్రిల్ 29, పెన్ పవర్:** వేసవి కాలంలో పిల్లలకు సెలవులు కావడంతో చాలా మంది విహార యాత్రలకు వెళ్తుంటారు. లేదా చుట్టాల ఇళ్లకు వెళ్తుంటారు. సరిగ్గా ఇదే సమయం కోసం ఎదురు చూస్తారు.. పక్కా ప్లానింగ్‌తో రెక్కీ నిర్వహిస్తారు.. తాళం వేసిన ఇళ్లను గుర్తిస్తారు.. తాళాలు పగుల కొట్టడం, తాళం తీయకుండానే బోల్టులు విప్పడం, అంతా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలోనే లోపలకు వెళ్లకుండానే కిటికీల గూండా గుట్టు చప్పుడు కాకుండా తలుపులు తీయడం లో సిద్ధ హస్తులు.. పని ముగించుకున్నాక వారు వేసుకొచ్చిన కారు ఎక్కడ పార్కింగ్ చేశారో అక్కడకు వెళ్లి దోచుకున్న నగలు, నగదుతో జారుకుంటారు.. ఇలా అనేక ఇళ్లకు కన్నం వేసి అంతరాష్ట్ర ముఠా ఒకటి అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోలీసులకు చిక్కింది.. తెలుగు రాష్ట్రాల్లో 32 చోరీలు చేసిన అంతర్రాష్ట్ర దొంగలు ముఠాను కోనసీమ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అమలాపురం పట్టణంలో 2023, 2024, 2025 సంవత్సరాల్లో చోరీలు చేసిన ముగ్గురు దొంగలను అమలాపురం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బి. కృష్ణారావు విలేకర్ల సమావేశంలో చోరీల చిట్టాను వివరించారు. వీరి నుంచి రూ.40 లక్షల విలువైన 400 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి వస్తువులు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో తాము దొంగిలించిన సొత్తును నగుదుగా మార్చుతున్న సమయంలో అమలాపురం పట్టణ పోలీసులు ఆదివారం ఉదయం ఆరెస్ట్ చేశారు. జిల్లా ఏఎస్పీ ఏవీఆర్పీబీ ప్రసాద్, అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, పట్టణ సీఐ పి. వీరబాబుతో కలసి ఎస్పీ కృష్ణారావు ఈ చోరీల వివరాలను వెల్లడించారు.పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన జంగా వెంకట్రావు. అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్, గుంటూరు అర్బన్ జిల్లా శ్రీరామ నగర్‌కు చెందిన కాట్ల కిషోర్ బాబు ఓ ముఠాగా ఏర్పడ్డారు.. గత అయిదేళ్లుగా వీరు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోరీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. విలాస వంతమైన జీవితానికి అలవాటుపడ్డ వీరు ముగ్గురు కారులో తిరుగుతూ సమీపంలోని లాడ్జీల్లో దిగి ఆపై కారుపై రాత్రివేళల్లో బయలుదేరి దొంగతనాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు. పగటి పూట వీళ్లు టార్గెట్ చేసుకున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించి ఆపై కారులోనే తిరుగుతారు. లేదా సమీపంలో ఎక్కడైనా పార్కింగ్‌చేసి ఆపై నడుచుకుంటూ తిరిగి రెక్కీ నిర్వహించి టార్గెట్‌ను నిర్ణయించుకుంటారు. ఆపై ఆక్కడి నుంచి వెళ్లిపోయి తిరిగి కారులోనే తిరిగి వచ్చి సమీపంలోనే ఎక్కడైనా పార్కింగ్‌చేస్తారు. ఆపై తాళాలు గుట్టుచప్పుడు కాకుండా తీసి ఆపై దోచుకుని వారు వచ్చిన కారులోనే వెళ్లిపోతారు. తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ, నల్గొండ తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డ వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 చోరీలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 15 చోరీలకు పాల్పడ్డారు. మొత్తం 32 చోరీ కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారు. అమలాపురం పట్టణం గాంధీనగర్ 2023 ఏప్రిల్లో మొదటి చోరీ, కురసాలవారివీధిలో 2024 ఆగస్టులో రెండో చోరీ, ఈ సంవత్సరం జనవరిలో మూడో చోరీ చేశారు. ఈ మూడు చోరీలకు సంబంధించి రూ.40 లక్షల సొత్తును రికవరీ చేశారు. నరసరావుపేటలో క్రికెట్ ఆటలో ఈ ముగ్గురికి పరిచయం ఏర్పడింది. కేసును ఛేదించిన పోలీసులకు నగదు రివార్డులు ఈ మూడు చోరీ కేసులను చాకచక్యంగా ఛేదించిన పోలీసు అధికారులు, క్రైమ్ పార్టీ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు అభినందించారు. వారికి నగదు రివార్డులు అందజేశారు. పట్టణ సీఐ పి. వీరబాబు, క్రైమ్ సీఐ ఎం గజేంద్రకుమార్, పట్టణ ఎస్ ఎన్ఆర్ కిషోర్బాబు, క్రైమ్ ఎస్సై రాంబాబు, ఏఎస్సై అయితాబత్తుల బాల కృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు ఎంఎస్ రాజు, రమణ, కాని సాయి, శుభాకర్, ప్రసాద్, శ్రీనివాస్, అర్జున్, హరి, చిన్న ప్రసాద్ కు ఎప్పీ కృష్ణారావు నగదు రివార్డులు అందజేసి అభినందించారు.

# సింగిల్ టైమ్ సెటిల్ మెంట్ లే ఔట్లు



**కర్నూలు, ఏప్రిల్ 29, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేని పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా వివిధ పట్టణాభివృద్ధి సంస్థల నుంచి 15 నుంచి 20 ఏళ్ల క్రితం అనుమతులు తీసుకుని, గడువులోగా పనులు పూర్తిచేయని 870 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇందులో అమరావతి పరిధిలోనే ఎక్కువ లేఅవుట్లు ఉన్నాయి. సీఆర్డీఏ పరిధిలో 624 లేఅవుట్లు, వీఎంఆర్డీఏ పరిధిలో 182 లేఅవుట్లు ఉన్నాయి.అలాగే కర్నూలు, తిరుపతి, శ్రీకాకుళం, పుట్టపర్తి వంటి చోట్ల మిగతా లేఅవుట్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఈ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన సుమారుగా 85 వేల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ.. లేఅవుట్లకు పర్మిషన్లు లేకపోవటంతో అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అలాంటి వారికి ప్రయోజనం కలగనుంది.లేఅవుట్ల అభివృద్ధి కోసం అనుమతులు తీసుకున్న తర్వాత.. మూడేళ్లలోగా నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. లేఅవుట్లలో రోడ్డు, కాలువల నిర్మాణంతో పాటుగా లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాతే.. మార్ట్‌గేజ్ పెట్టిన ప్లాట్లను పట్టణాభివృద్ధి సంస్థలు విడుదల చేస్తాయి. అయితే ఏపీలో 870 లేఅవుట్లకు పర్మిషన్లు తీసుకున్నా కూడా.. గడువులోగా పనులు పూర్తి చేయలేదు. ఈ 870 లేఅవుట్లలో 85 వేల వరకూ ప్లాట్లు ఉన్నాయి. అయితే పనులు పూర్తి చేయకపోవటంతో మూడేళ్ల తర్వాత ఈ లేఅవుట్ల పర్మిషన్లు రద్దు అయ్యాయి. అయితే మరోసారి ఫీజులు కట్టి పర్మిన్లు పునరుద్ధరించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. భారీగా ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సైతం చెల్లించాల్సి ఉండటంతో వ్యాపారులు ముందుకురాలేదు. దీంతో ఈ లేఅవుట్లలోని 85 వేల ప్లాట్లను కొన్న కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యా.యి.అనుమతిలేని ప్లాట్లలో ఇళ్లు కట్టుకోవడానికి అధికారులు అనుమతించలేదు. అలాగే బ్యాంకుల్లో రుణం తీసుకోవటానికి ఎల్‌పీ నంబర్ లేకపోవటంతో.. బ్యాంకు అధికారులు ఒప్పుకోలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు పునరుద్ధరించుకునే అవకాశం కల్పించింది. అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను సైతం మినహాయించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు సూచిస్తున్నారు.

# 14 ఏళ్లకే 15 రికార్డులు ఔట్.. వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేసిన రికార్డులివే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక యువ క్రికెటర్ కు ఐపీఎల్ లో సెంచరీ కొట్టడమే పెద్ద కల. ఇక 35 బంతుల్లోనే ఆ ఘనతను సాధిస్తే అద్భుతం. అదే 14 ఏళ్ళ వయసులో ఈ ఫీట్ నమోదు చేస్తే అంతకంటే ఇంకో అద్భుతం ఉండదు. ఆడుతోంది ఐపీఎల్.. ప్రత్యర్థి జట్టులో అంతర్జాతీయ బౌలర్లు.. ఈ దశలో ఒక 14 ఏళ్ళ కుర్రాడు 35 బంతుల్లో సెంచరీ చేస్తాడని ఊహిస్తామా... కానీ రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. జైపూర్ లో సోమవారం (ఏప్రిల్ 28) గుజరాత్ టైటాన్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ టోర్నీలో బెస్ట్ బౌలింగ్ లైనప్ గా పేరున్న గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు.

మొదట 17 బంతుల్లో హాఫ్ సెంచరీ.. పూర్తి చేసుకున్న వైభవ్ ఆ తర్వాత కూడా అదే జోరును కొనసాగిస్తూ 35 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని ఐపీఎల్ లో సంచలనంగా మారాడు. కేవలం తన మూడో మ్యాచ్ లోనే 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకొని సంచలనం సృష్టించాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లతో పాటు ఏకంగా 11 సిక్సర్లున్నాయి. ఇషాంత్ శర్మ వేసిన నాలుగో ఓవర్లో ఏకంగా 28 పరుగులు రాబట్టి ఔరా అనిపించాడు.ఇక కరీం జనతా వేసిన 10 ఓవర్లో ఏకంగా 30 పరుగులు చేసి స్టేడియాన్ని హోరెత్తించాడు. తన సంచలన బ్యాటింగ్ తో వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేసిన రికార్డ్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

1)ఐపీఎల్ లో హాఫ్ సెంచరీ చేసుకున్న పిన్న వయస్కుడు సూర్యవంశీ.. ఈ రికార్డ్ గతంలో రియాన్ పరాగ్ పేరిట ఉంది. 2019 లో పరాగ్ 17 ఏళ్ల 175 రోజులు వయసులో ఐపీఎల్ లో హాఫ్ సెంచరీ కొట్టటాడు.

2) మెన్స్ టీ20 క్రికెట్ లో హాఫ్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడు. 2022లో 15 సంవత్సరాల 360 రోజుల వయసులో హసన్ ఐసాఖిల్ (బూస్ట్ డిఫెండర్స్).. కాబూల్ ఈగల్స్ పై హాఫ్ సెంచరీ చేశాడు.

3) మెన్స్ టీ20 క్రికెట్ లో 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో సెంచరీ నమోదు చేసిన ఏకైక ప్లేయర్ సూర్యవంశీ.

4) ఐపీఎల్ లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు సూర్యవంశీ. అంతకముందు 2009 లో 19 ఏళ్ల 253 రోజుల వయసులో మనీష్ పాండే పేరిట ఈ రికార్డ్ ఉంది.

5) మెన్స్ %u%20 క్రికెట్ లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు సూర్యవంశీ. 2013 లో 18 సంవత్సరాలు 118 రోజు వయసులో సెంచరీ చేసిన విజయ్ జోల్‌ను అధిగమించాడు. మహారాష్ట్ర ప్లేయర్ అయిన విజయ్ జోల్ ముంబైపై ఈ ఫీట్ సాధించాడు.

6) ఐపీఎల్ లో రెండో ఫాస్టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు. 2013లో పూణే వారియర్స్ ఇండియాపై క్రిస్ గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన రికార్డ్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు.

7) ఐపీఎల్ లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఇండియన్స్ ప్లేయర్ గా వైభవ్ చరిత్ర సృష్టించాడు. 2010లో ముంబై ఇండియన్స్‌పై యూసుఫ్ పఠాన్ 37 బంతుల్లో సెంచరీ చేసి నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు.

8) ఐపీఎల్ 2025 సీజన్ లో ఫాస్టెస్ట్ సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై ప్రియాంష్ ఆర్య 39 బంతుల్లో సెంచరీ చేసిన రికార్డును అధిగమించాడు,

9) గుజరాత్ టైటాన్స్ పై ఫాస్టెస్ట్ సెంచరీ చేశాడు. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాడు గుజరాత్ పై విల్ జాక్స్ 41 బంతుల్లో చేసిన సెంచరీని అధిగమించాడు.

10) 11 సిక్సర్లతో ఐపీఎల్ లో ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్ గా రికార్డ్ ను సమం చేశాడు. 2010 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున రాజస్థాన్ రాయల్స్ పై మురళీ విజయ్ చేసిన 11 సిక్సర్ల రికార్డును సమం చేశాడు.

11) 11 సిక్సర్లతో ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన అన్‌క్యాప్డ్ బ్యాట్స్‌మన్ – ఐపీఎల్ 2020లో ముంబై ఇండియన్స్ తరపున ఇషాన్ కిషన్ రాయల్ ఛాలెంజర్స్ పై కొట్టిన 9 సిక్సులు కొట్టిన రికార్డును అధిగమించాడు.

12) 11 సిక్సర్లతో ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్ గా రికార్డ్ సృష్టించాడు. ఐపీఎల్ 2018లో రాయల్ ఛాలెంజర్స్ పై సంజు శాంసన్ కొట్టిన 10 సిక్సర్లను అధిగమించాడు.

13) ఐపీఎల్ సెంచరీలో అత్యధిక బౌండరీ శాతం వైభవ్ (93.07) పేరిట ఉంది. ఐపీఎల్ 2023 లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు యశస్వి జైస్వాల్ (90.32) బౌండరీ శాతాన్ని అధిగమించాడు.

14) ఐపీఎల్ చరిత్రలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన క్రికెటర్ గా నిలిచాడు. అంతకముందు 17 ఏళ్ల 39 ఏళ్ల వయసున్న ముజీబ్ ఉర్ రెహమాన్ పేరిట ఉన్న రికార్డ్ ను అధిగమించాడు.

15) మెన్స్ %u%20 చరిత్రలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన క్రికెటర్. 15 సంవత్సరాల 74 సంవత్సరాల వయస్సులో అలుసిన్ తురేను వైభవ్ అధిగమించాడు.

## బ్రిట్స్ వణికించినా రాణా గెలిపించింది: సఫారీలపై
# టీమిండియా మహిళలు థ్రిల్లింగ్ విక్టరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే ట్రై సిరీస్‌లో భారత మహిళల జట్టు వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. మంగళవారం (ఏప్రిల్ 29) సౌతాఫ్రికా మహిళలతో జరిగిన మ్యాచ్ లో 15 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. తొలి వికెట్ కు లారా వోల్వార్ట్, బ్రిట్స్ (107 బంతుల్లో 109: 13 ఫోర్లు, 3 సిక్సర్లు) ఏకంగా 140 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పినా.. ఆ తర్వాత భారత బౌలర్లు పుంజుకొని అద్భుతంగా రాణించారు. కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ లో స్నేహ రాణా 5 వికెట్లతో సత్తా చాటడంతో ఓడిపోయే మ్యాచ్ లో గెలుపు అందుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. 277 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు అదిరిపోయే ఆరంభం లభించింది. తొలి వికెట్ కు వోల్వార్ట్, బ్రిట్స్ ఏకంగా 140 పరుగులు జోడించి జట్టును పటిష్ట స్థితిలో ఉంచారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని దీప్తి శర్మ విడగొట్టింది. 2 వికెట్ల నష్టానికి 181 పరుగులతో విజయం దిశగా వెళ్తున్న సఫారీలు ఒక్కసారిగా కుప్పకూలారు. స్పిన్నర్ స్నేహ రాణా ధాటికి వరుస విరామాల్లో వికెట్లను కోల్పోతూ వచ్చింది. ఒక ఎండ్ లో టాజ్మిన్ బ్రిట్స్ ఒంటరి పోరాటం చేసినా ఆమెకు మిగిలిన వారి నుంచి పెద్దగా సహకరించలేదు. 48 ఓవర్ చివరి బంతికి ఔట్ కావడంతో సౌతాఫ్రికా ఓటమి ఖరారైంది.

భారత బౌలర్లలో స్నేహ రాణా 5 వికెట్లు పడగొట్టింది. అరుంధతి రెడ్డి, చరని, దీప్తి శర్మ తలో వికెట్ తీసుకున్నారు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన భారత మహిళలు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ప్రతీక రావల్ 78పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచింది. స్మృతి మంధన (36), హర్మాన్ ప్రీత్ కౌర్ (41), జెమీమా రోడ్రిగ్స్ (42) రాణించారు. ఏ టోర్నీలో తర్వాత మ్యాచ్ శ్రీలంక, సౌతాఫ్రికా జట్ల మధ్య గురువారం (మే 1) జరుగుతుంది.

# ఆరెక్స్ బ్యూటీ వాటితోనే సరిపెడుతుందిగా..?



సంయుక్త మీనన్ ఇలా లేచింది





ఇన్‌స్టాగ్రామ్ సాయి మంజ్రేకర్ యొక్క రాజ జాతి వైబ్‌లను ఇష్టపడుతుంది

బాలీవుడ్ లో సీరియల్స్ చేస్తూ ఉన్న భామని ఆరెక్స్ 100 తో టాలీవుడ్ కి పరిచయం చేశాడు డైరెక్టర్ అజయ్ భూపతి. పాయల్ రాజ్ పుత్ చేసిన ఆరెక్స్ 100 సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఐతే పాయల్ కన్నా ముందు అజయ్ ఈ పాత్ర చేయాలని తెలుగులో అప్పటికే పాపులారిటీ సంపాదించిన కొందరు హీరోయిన్స్ ని అడిగాడు. కానీ వాళ్లంతా ఆ పాత్రని రిజెక్ట్ చేశారు. ఐతే పాయల్ మాత్రం ఇలాంటి సినిమాతో ఎంట్రీ బాగుంటుందని ఆలోచించి పిక్ చేసుకుంది.ఇక ఆరెక్స్ 100 సినిమా రిలీజ్ తర్వాత పాయల్ రాజ్ పుత్ టాలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ పాత్ర పాయల్ తప్ప వేరే ఎవరైనా నాట్ సూటబుల్ అనేలా చేసింది. ఐతే ఆరెక్స్ 100 తర్వాత పాయల్ కి మళ్లీ అదే తరహా పాత్రలు రావడం జరిగింది. ఐతే ఒకటి రెండు పర్వాలేదు కానీ తనని అందరు అలానే చూస్తున్నారని పాయల్ ఫీలైంది.కొన్ని సినిమాల్లో మంచి రోల్స్ పడినా అవి సరిగా ఆడకపోవడంతో అమ్మడు కెరీర్ లో వెనకపడింది. ఐతే మళ్లీ ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితోనే మంగళవారం సినిమా చేసింది పాయల్ రాజ్ పుత్. ఆ సినిమాలో తన నటనతో మెస్మరైజ్ చేసింది అమ్మడు. అదేంటో పాయల్ లో కొత్త కోణాన్ని.. ఆమె లోని నటిని అజయ్ భూపతి మాత్రమే గొప్పగా చూపించగలుగుతున్నాడు. ఈ విషయంలో అజయ్ భూపతికి క్రెడిట్ ఇవ్వాల్సిందే.మంగళవారం సినిమాలో పాయల్ నటనతో ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ తర్వాత మళ్లీ కెరీర్ ఊపందుకుంటుందని అనుకోగా పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ఐతే పాయల్ ఫ్రీ టైం లో ఎక్కువగా ఫోటో షూట్స్ చేస్తూ కాలం వెళ్లదీస్తుంది. అమ్మడు ఈమధ్య కాలంలో సినిమాల్లో కన్నా ఫోటో షూట్స్ లోనే ఎక్కువ కనిపిస్తుంది. అది పాయల్ ఫ్యాన్స్ కి కాస్త అసంతృప్తిగా ఉంది. అఫ్కోర్స్ సిల్వర్ స్క్రీన్ మీద చేసే గ్లామర్ షో కన్నా ఫోటో షూట్స్ తోనే ఫాలోవర్స్ ఎక్కువ ఎంటర్టైన్ అవుతున్నారు. అయినా కూడా పాయల్ ని మళ్లీ తర మీద చూడాలని ఉత్సాహ పడుతున్నారు. మంగళవారం 2 ఉంటుందని న్యూస్ వినిపిస్తున్నా అందులో పాయల్ ఉంటుందా లేదా కొత్త హీరోయిన్ ని తీసుకొస్తారా అన్న డౌట్ ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com